


RNI NO. TELTEL/2014/61071

# జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :154 | గురువారం సెప్టెంబర్ 24,2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

## 100 శాతం టారిఫ్‌ల ముప్పు వేళ..



డిసెంబరులో అమెరికా పర్యటనకు మోదీ?

ఫ్లోరిడాలో జీ20 సదస్సు.. డిసెంబర్ 14, 15న

మోదీ-ట్రంప్ ద్వైపాక్షిక భేటీకి అవకాశం

పర్యటనపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది

భారత్ ఎగుమతులపై 100% వరకు సుంకాల ముప్పు

రష్యా, ఇరాన్‌లపై అమెరికా ఆంక్షలు

భారత్, చైనాలపై సుంకాలకు అధ్యక్షుడికి అధికారం

పర్యటన వేళ వాణిజ్య అంశాలు కీలకంగా మారే అవకాశం

# ప్రతి గడపకూ ఆరోగ్య సంరక్షణ..

## ఆయుష్మాన్ భారత్‌పై మోదీ

### ఆయుష్మాన్ భారత్‌కు 8 ఏళ్లు పూర్తి

- 60 కోట్ల మందికి రూ.5 లక్షల ఆరోగ్య రక్షణ
- ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య పథకంగా గుర్తింపు
- 48.54 కోట్ల ఆయుష్మాన్ కార్డుల జారీ
- 39 వేలకుపైగా ఆస్పత్రులు పథకంలో నమోదు
- రూ.2 లక్షల కోట్లకు పైగా వైద్య సేవలు
- సామాన్యులపై వైద్య ఖర్చుల భారం తగ్గించే లక్ష్యం
- 2018లో ఝార్ఖండ్‌లో పథకం ప్రారంభం
- ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థ బలోపేతానికి ప్రాధాన్యం



ఆరోగ్యవంతమైన సమాజం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన పథకం ఆయుష్మాన్ భారత్ . ఈ పథకం ప్రారంభమై ఎనిమిదేళ్లు పూర్తైన సందర్భంగా ప్రధాని మోదీ (ావీ చీుతీవఅనతీు వీశీఅఱ) సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఆయుష్మాన్ భారత్ కింద 60 కోట్ల మంది లబ్ధిదారులు ఏడాదికి రూ.5 లక్షల ఆరోగ్య బీమా రక్షణను పొందుతున్నట్లు తెలిపారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య సంరక్షణ పథకంగా నిలిచిందని కొనియాడారు. ప్రతి గడపకూ ఆరోగ్య సంరక్షణ చేరుతుండడంతో.. క్షేత్రస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ బలోపేతం అవుతోందన్నారు.

పేజి 2లో ▶



## సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను

## అరెస్ట్ చేయండి:

సర్ నిర్ణయాలను ఈసీ లో ఏకపక్షంగా తీసుకుంటున్నారంటూ జాతీయ మీడియాలో వచ్చిన కథనాలపై విపక్షాలు విమర్శలు గుప్పించాయి. దేశంలో ఎన్నికల ప్రక్రియను బలహీనపరిచిన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశాయి. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా ఈసీని అడ్డుపెట్టుకుని ఓటు చోరీ చేస్తూ.. ఎన్నికల్లో గెలుస్తున్నారని ఆరోపించాయి. భాజపా, ఆర్ఎస్ఎస్, ఎన్నికల సంఘం కుమ్మక్కై దేశద్రోహానికి పాల్పడ్డాయని విమర్శించాయి.



## ఈసీల నియామకాలపై సుప్రీం ధర్మాసనంలో భిన్నాభిప్రాయాలు

- ఈసీల నియామకాలపై సుప్రీం ధర్మాసనంలో భిన్నాభిప్రాయాలు
- 2023 ఎన్నికల కమిషనర్ల నియామక చట్టంపై పిటిషన్
- సీజేఐ స్థానంలో కేంద్ర మంత్రిని చేర్చడంపై అభ్యంతరం
- ఈసీ స్వతంత్రత, తటస్థతపై జస్టిస్ దత్తా ఆందోళన
- చట్టం రాజ్యాంగ ప్రమాణాలను అందుకుంటుందా? అని ప్రశ్న
- విస్తృత ధర్మాసనానికి నివేదించాలన్న ప్రభుత్వ అభ్యర్థనను దత్తా తిరస్కరణ
- జస్టిస్ శర్మ విభేదం.. విస్తృత ధర్మాసనం అవసరమని అభిప్రాయం
- భిన్నాభిప్రాయాలతో అంశాన్ని సీజేఐ ఎదుట ఉంచాలని నిర్ణయం

2లో



- సీతారామ ప్రాజెక్టు ద్వారా 10 నియోజకవర్గాలకు నీరు
- మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభం
- ఇల్లందుకు సీతారామ జలాలు అందిస్తాం
- జూలూరుపాడు, యాతాలకుంట టన్నెళ్లతో సాగునీరు
- నీరు, కరెంటును పొదుపుగా వాడాలని రైతులకు సూచన
- ఆరుతడి పంటలు, పామాయిల్ సాగుకు ప్రోత్సాహం



### ఉమ్మడి ఖమ్మం జిల్లాలో

## పది లక్షల ఎకరాలకు గోదావరి జలాలు: మంత్రి తుమ్మల

## 'పీవోకేలో దురాగతాలు'..

### ఐరాసలో పాక్‌ను ఎండగట్టిన కశ్మీరీ మహిళ



పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ లో దాయాది సాగిస్తున్న దురాగతాలను జమ్మూకశ్మీర్‌కు చెందిన ఓ మహిళా సామాజిక కార్యకర్త ఐరాస వేదికగా ఎండగట్టారు. పీవోకేలో క్షీణిస్తున్న మానవ హక్కుల పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

## జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదలకు కర్ణాటక అంగీకారం



2లో

## ఎన్‌నినో వల్ల కాదు..

### కాంగ్‌నినో వల్లే కరెంట్ కోతలు: కేటీఆర్

హైదరాబాద్: కాంగ్రెస్ ఉంటే కరెంట్ ఉండదని గతంలో తాము చెప్పామని, ఇప్పుడు అదే జరుగుతోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్విమర్శించారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. 'కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ పోయింది' అంటూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. "మా హయాంలో విద్యుత్ వ్యవస్థ చాలా అద్భుతంగా నడిచింది.

పేజి 2లో ▶



## 25న గణేశ్ నిమజ్జనం..

### హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు: సజ్జనార్



హైదరాబాద్: వినాయక విగ్రహాల నిమజ్జనం వేడుకల్లో అన్ని విభాగాల ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తున్నారని హైదరాబాద్ (ఎఎఎవతీఝఝఎ) సీపీ సజ్జనార్ (బ్రా ఝయయిఝఅఝతీ)తెలిపారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గణేశ్ వేడుకలకు సంబంధించి కొన్ని ఫేక్ వీడియోలు వైరల్ చేశారని, పాత, ఫేక్ వీడియోలు పోస్టు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గణేశ్ మండపాల వద్ద వల్గర్ పాటలు, డ్యాన్స్‌లపై ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. నిమజ్జనానికి హైదరాబాద్‌లో 20వేల మంది, ఇతర జిల్లాల్లో 8,400 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొంటారని చెప్పారు. ఖైరతాబాద్, బాలాపూర్ గణేశ్ శోభాయాత్రకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. వినాయక చవితి వేడకల పర్యవేక్షణకు ఈసారి ఏఐ టెక్నాలజీ వినియోగిస్తున్నామన్నారు. నిమజ్జనం వేడుకల్లో డీజేలు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఖైరతాబాద్ గణేశ్ దర్శనానికి ఇవాళ అర్ధరాత్రి 12గంటల వరకే అనుమతి

## తీరం దాటనున్న తీవ్ర వాయుగుండం.. తీర ప్రాంతాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్



2లో

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

విజయనగరం రూరల్: జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి బుధవారం జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.



పేజి 2లో ▶

## ప్యారడైజ్ సినిమా టికెట్ ధరల పెంపును పునఃసమీక్షించండి: హైకోర్టు




2 లో

# 100 శాతం టారిఫ్‌ల ముప్పు వేళ..

మొదటిపేజీ తరువాయి

భారత ప్రధాని నరేంద్రమోదీ డిసెంబర్‌లో అమెరికాలో పర్యటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. డిసెంబర్ 14, 15 తేదీల్లో ట్రంప్ సర్కార్ ఫ్లోరిడాలో జీ20 సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో ఈ పర్యటన జరగనున్నట్లు తెలుస్తోంది. ఆ సందర్భంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, మోదీ మధ్య ద్వైపాక్షిక భేటీ జరగొచ్చని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దీనిపై భారత ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

అమెరికా–ఇరాన్ మధ్య 3 గంటల సమావేశం వేళ.. హర్మూజ్ వద్ద పేలుళ్లు

రష్యా, ఇరాన్ లపై ఆంక్షలను విధించేందుకు, వాటితో వాణిజ్యం కొనసాగిస్తోన్న భారత్, చైనాలపై సుంకాల మోత మోగించేందుకు అమెరికా ప్రభుత్వం తీసుకువచ్చిన 'ద లిండ్సే ఓ గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ బిల్లు'పై ఇటీవల ట్రంప్ సంతకం చేసిన సంగతి తెలిసిందే. దీంతో అమెరికా కు భారత్ ఎగుమతి చేసే వస్తువులపై 100 శాతం వరకు సుంకాలు విధించేలా అధ్యక్షుడికి అధికారం దఖలు పడింది. ఈ సుంకాల ముప్పు వేళ.. ప్రధాని పర్యటన జరగనున్నట్లు తెలుస్తోంది. ఆ సందర్భంగా మోదీ–ట్రంప్ మధ్య భేటీ జరిగే అవకాశాన్ని భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియోగోర్ ఇటీవల సూచన ప్రాయంగా వెల్లడించారు.

# పది లక్షల ఎకరాలకు గోదావరి జలాలు: మంత్రి తుమ్మల

మొదటిపేజీ తరువాయి

భద్రాద్రి రాముల వారి ఆశీస్సులతో సీతారామ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాల్లో గోదావరి జలాలు పారించడమే తమ లక్ష్యమన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు. ఖమ్మం జిల్లా అశ్వాపురం మండలం బీజీ కొత్తూరు వద్ద... మారెళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఎల్ నినో లాంటి రాకాసి ప్రకృతి పరిస్థితులు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనసుతో నిధులు మంజూరు చేశారని కొనియాడారు. ఇల్లందు నియోజకవర్గానికి సీతారామ నీళ్లు అందిస్తామని, జూలూరుపాడు టన్నెల్ పూర్తి చేసి పాలేరుకు... యాతాలకుంట టన్నెల్ పూర్తి చేసి సత్తుపల్లికి గోదావరి జలాలు అందించి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేస్తామని స్పష్టం చేశారు. ఎల్ నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గిన తరుణంలో... సీతారామ ప్రాజెక్టే సాగు చేసిన పంటలకు కొండంత భరోసాగా నిలిచిందని రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అయితే, నీటిని, కరెంటును పొదుపుగా వాడి రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని మంత్రి సూచించారు. తుమ్మల చెరువుకు గోదావరి జలాలు కావాలని దశాబ్దాలుగా రైతులు ఎదురుచూస్తున్న కల నేడు మారెళ్లపాడు ఎత్తిపోతల ద్వారా నెరవేరిందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు లేని స్థిరమైన వ్యవసాయం కోసం రైతులు పామాయిల్ సాగును పెద్ద ఎత్తున చేపట్టాలని పిలుపునిచ్చారు.

గత ప్రభుత్వం భద్రాచలం రామాలయ అభివృద్ధిలో మాట తప్పిందని, కానీ రేవంత్ రెడ్డి పాలనలో భద్రాచలం రామాలయాన్ని ముందు తరాలకు తెలిసేలా అద్భుతంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లోనూ అభివృద్ధిలో నెంబర్ వన్ స్థానంలో నిలుపుతామని మంత్రులు ధీమా వ్యక్తం చేశారు.

# 'పీవోకేలో దురాగతాలు'..

మొదటిపేజీ తరువాయి

శాంతియుతంగా నిరసనలు చేస్తున్న పౌరులను పాకిస్థాన్ భద్రతా దళాలు కాల్చిచంపుతున్నాయని ఆరోపించారు. ఈ హత్యలపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. 'అసోసియేషన్ ఆఫ్ టెర్రర్ విక్టిమ్స్ ఇన్ కశ్మీర్' తరఫున పనిచేస్తున్న, బారాముల్లాకు చెందిన తస్లీమా అక్తర్ యూఎన్‌హెచ్‌ఆర్‌సీ సమావేశంలో ఈమేరకు ప్రసంగించారు.

"ఆర్థిక, పాలనాపరమైన సమస్యలపై ఇటీవల పీవోకేలో శాంతియుత నిరసనలు జరిగాయి. అయితే, పాక్ (ఘుఎఆర్ఘుఅ) ప్రభుత్వం వాటిని క్రూరంగా అణచివేసింది. వందలాది మంది కార్యకర్తలను అరెస్టు చేసింది. కీలక నేతలను నిర్బంధించింది. ఇంటర్నెట్‌ను నిలిపివేసింది. హింసాత్మక ఘర్షణల్లో పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. పాక్ బలగాల ప్రతీకార చర్యలు, అమాయక పౌరుల హత్యలను వెంటనే ఆపాలి. సమాచార వ్యవస్థను పునరుద్ధరించాలి. ఈ వ్యవహారంలో యూఎన్‌హెచ్‌ఆర్‌సీ తక్షణమే జోక్యం చేసుకోవాలి" అని తస్లీమా అక్తర్ డిమాండ్ చేశారు.

డీల్స్ కోసం ట్రంప్ తహతహ.. డీలాపడేలా జిన్‌పింగ్ నిర్ణయం

మరోవైపు.. పీవోకేకు భిన్నంగా జమ్మూకశ్మీర్ (ఝుఎఎబ ఖుంష్ట్రఎఅతీ) అభివృద్ధి దిశగా పయనిస్తోందని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా పురోగతి సాధించిందన్నారు. ఉపాధి కల్పనతోపాటు స్థానిక వ్యాపారాలకు ఊతం లభిస్తోందని చెప్పారు. స్మార్ట్ సిటీ కార్యక్రమాలు, గ్రామీణ మౌలిక సదుపాయాలు.. అభివృద్ధిని మరింత బలోపేతం చేశాయని పేర్కొన్నారు.

# ఐఐటీల్లో ఐదేళ్ల బీటెక్ కోర్సులు?.. ఐఐటీ- ఢిల్లీ మాజీ డైరెక్టర్ ప్రతిపాదన

ఇటీవల బాంబే ఐఐటీలో ఓ విద్యార్థి ఆత్మహత్యపై వివాదం నెలకొన్న నేపథ్యంలో ఐఐటీ ఢిల్లీ మాజీ డైరెక్టర్, బిట్స్ పిలానీ క్యాంపెసెస్ గ్రూప్ వైస్ ఛాన్సలర్ వి.రామ్‌గోపాల్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. విద్యా ప్రమాణాలు తగ్గకుండానే విభిన్న నేపథ్యాల నుంచి వచ్చే విద్యార్థులకు ఫ్లెక్సిబుల్ లెర్నింగ్ విధానాన్ని అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. విద్యార్థుల అభ్యాసన వేగం, వారి అకడమిక్ ప్రిపరేషన్‌లో అంతరాలను అధిగమించేందుకు ఐఐటీల్లో ఐదేళ్ల బీటెక్ ప్రోగ్రామ్‌లను ప్రవేశపెట్టే అంశాన్ని పరిశీలించాలని కోరారు. తరగతి గదుల్లో విద్యార్థుల నేపథ్యం, వారి సామర్థ్యాల్లో తేడాలను ప్రస్తుతం ఐఐటీల్లో ఉన్న 'అందరికీ ఒకేరకమైన విధానం' పరిగణనలోకి తీసుకోవడం లేదని వాదించారు. విద్యార్థులంతా ఒకే వేగంతో నేర్చుకోలేరనే విషయాన్ని గుర్తిస్తూ విద్యా ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకనుగుణంగా విద్యార్థులకు తగిన సమయం, సహకారం అందించాల్సి ఉంటుందని తెలిపారు.

ఐఐటీ విద్యార్థి ఆత్మహత్య ఘటనతో ప్రొఫెసర్ డి.సూర్యనారాయణ చుట్టూ వివాదం నెలకొనడంపై రామ్‌గోపాల్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రొఫెసర్ డి.సూర్యనారాయణపై జరుగుతోన్న దుష్ప్రచారం నన్ను కలవరపరిచింది. సూర్యానారాయణ నాకు వ్యక్తిగతంగా తెలుసు. ఆయన అత్యుత్తమ అధ్యాపకుల్లో ఒకరు. నైతిక విలువలు ఉన్న వ్యక్తి. ప్రస్తుతం వ్యక్తమవుతున్న ఆందోళనలను నిష్పాక్షికంగా పరిశీలించాలి తప్ప.. ఓ వ్యక్తికి వ్యతిరేకంగా బహిరంగ ప్రచారం చేయడం వల్ల ఎవరికీ ప్రయోజనం ఉండదు" అన్నారు. "ప్రస్తుతం ఎక్కువమంది విద్యార్థులు కోచింగ్ సంస్కృతి నుంచి వస్తున్నారు. రకరకాల ర్యాంకులు సాధించిన విద్యార్థులందరూ తరగతి గదుల్లో ఒకచోట కలుస్తున్నారు. వీరంతా ఒకే వేగంతో నేర్చుకుంటారని ఆశించలేం. వివిధ నేపథ్యాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం ఐఐటీలు తలుపులు తెరవడంలో తప్పులేదు.. కానీ, బోధన, అభ్యాసన పద్ధతుల్లో ఈ వైవిధ్యాన్ని ఐఐటీలు పరిగణనలోకి తీసుకున్నాయా? లేదా? అనేదే ప్రధానమైన ప్రశ్న. అధ్యాపకులు సైతం అన్ని తరగతుల్లోనూ ఒకే స్థాయిలో బోధించలేరు. నెమ్మదిగా చెబితే కొందరు విద్యార్థులు ఆసక్తిని కోల్పోతారు.. మరీ వేగంగా చెబితే మరికొందరు వెనకబడిపోతారు" అని రామ్‌గోపాల్‌రావు వివరించారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో అద్భుతమైన ర్యాంకులు సాధించిన విద్యార్థులు కూడా తన క్లాస్‌లో ఇబ్బంది పడటాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఇది అడ్మిషన్ కేటగిరీకి సంబంధించిన సమస్య కాదని.. కోచింగ్ నుంచి స్వతంత్రంగా నేర్చుకొనే విధానానికి మారడం ఎవరికైనా కష్టంగానే అనిపించవచ్చన్నారు.

# సాంకేతికతను అందిపుచ్చుకునే బాధ్యత యువతరానిదే: చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ప్రపంచమంతా మెచ్చే నగరంగా అమరావతి మారుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తుళ్లూరు మండలం అబ్బరాజుపాలెం వద్ద ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఫౌండేషన్ కార్యక్రమంలో సీఎం పాల్గొని భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. రాజధానిలో నిర్మించే ఎల్వీ ప్రసాద్ ఇనిస్టిట్యూట్ ప్రపంచంలోనే నంబర్ వన్ కావాలని ఆకాంక్షించారు. ఈ ఇనిస్టిట్యూట్‌కి 12 ఎకరాలు కేటాయించినట్లు తెలిపారు.

"అమరావతికి అనేక ఉన్నత విద్యాసంస్థలు వచ్చాయి.. వస్తున్నాయి. రూ.60వేల కోట్లతో రోడ్లు నిర్మిస్తున్నాం. రాజధానికి స్పోర్ట్స్ సిటీ, విమానాశ్రయం వస్తాయి. అమరావతి హెల్త్ కేర్ హబ్‌గా మారుతుంది. క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్.. గేమ్ ఛేంజర్స్ అవుతాయి. ప్రపంచంలో ఆరు దేశాల్లోనే క్వాంటమ్ ఉంది.. అమరావతికీ వస్తుంది. 21 కంపెనీలు స్టార్టప్‌లతో ముందుకొచ్చాయి. ఏఐ, డేటా సెంటర్, క్వాంటమ్, డీప్ టెక్నాలజీ వస్తున్నాయి. కర్నూలులో అన్ని రకాల డ్రోన్లు తయారు చేస్తున్నారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. భవిష్యత్తు అంతా ఇన్నోవేషన్స్ రంగానిదే. ప్రతి ఆవిష్కరణకు అమరావతే వేదిక కావాలి. సాంకేతికతను అందిపుచ్చుకునే బాధ్యత యువతరానిదే" అని సీఎం చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రి నారాయణ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్‌నినో వల్ల కాదు..

## కాంగ్‌నినో వల్లే కరెంట్ కోతలు: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ వచ్చాక రాష్ట్రంలో కరెంట్ ఇబ్బందులు ఉన్నాయని అన్ని పత్రికలు కథనాలు రాశాయి. ఏ సబ్‌స్టేషన్‌లో చూసినా 6 గంటలకు మించి విద్యుత్ సరఫరా ఉండట్లేదు. కరెంట్ ఇవ్వట్లేదని అడిగితే ఎల్‌నినో అంటున్నారు. ఎన్‌నినో వల్ల కాదు.. కాంగ్‌నినో వల్లే ఈ కరెంట్ కోతలు.

జెన్‌కోలో బొగ్గు నిల్వలు లేవు. సింగరేణిలో 40లక్షల టన్నుల బొగ్గు మాయమైంది. బొగ్గు ఉంటే ఎందుకు థర్మల్ విద్యుత్ స్టేషన్లను మూసేస్తున్నారు? నీళ్లు లేక జల విద్యుత్ ప్లాంట్లు మూతపడ్డాయి. మీరు హామీ ఇచ్చినట్లుగా రాష్ట్రంలోని రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వాల్సిందే" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి

వర్షాల పరిస్థితిపై సమీక్షించారు. వర్షాల ప్రభావం, నీటి ప్రవాహాలు, రిజర్వాయర్లు, కాజ్‌వేలు తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం కారణంగా పశ్చిమ ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా విజయనగరం, నెల్లిమర్ల డెంకాడ, పూసపాటిరేగ, భోగాపురం ఎస్.కోట తదితర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. తాటపూడి ఆంధ్ర, నాగావళి, మడ్డువలస, నారాయణపురం తదితర రిజర్వాయర్లలో నీటి ప్రవాహ పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. బ్యారేజీలు, వాగులు, వంకలు, కాజ్‌వేల వద్ద పరిస్థితి ప్రమాదకరంగా మారకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.

పూసపాటిరేగ, భోగాపురం ప్రాంతాల్లో హై అలర్ట్ కొనసాగించాలని, నీటి ప్రవాహాలు, వర్షపాతం పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పట్టణాలు, గ్రామాల్లో డ్రైనేజీలు సజావుగా పనిచేసేలా చర్యలు తీసుకుని మురుగు కాలువల్లో నీరు నిల్వకుండా, నిరంతరం ప్రవాహం ఉండేలా చూడాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సంయుక్త కలెక్టర్ ఎస్ సేధు మాధవన్, డీఆర్‌ఓ సీహెచ్ సత్తిబాబు, ఆర్డీవోలు, డీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

# ప్యారడైజ్ సినిమా టికెట్ ధరల పెంపును పునఃసమీక్షించండి: హైకోర్టు

మొదటిపేజీ తరువాయి

నటుడు నాని నటించిన ప్యారడైజ్ సినిమా టికెట్ ధరల పెంపును పునఃసమీక్షించి ఉపసంహరించుకునే అంశాన్ని పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. టికెట్ ధరల పెంపు మెమోను సవాలు చేస్తూ ఓ న్యాయవాది దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ విచారణ చేపట్టి ఈమేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. "ఈ సినిమా టికెట్ ధరలను పెంచుతూ ప్రభుత్వం ఈనెల 20న జారీ చేసిన మెమో.. చట్టంతోపాటు ఈ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులకు విరుద్ధం. అయితే కోర్టు ధిక్కరణ పిటిషన్‌లో ఎలాంటి ఆదేశాలివ్వలేం. ఈనెల 24న విడుదల కానున్న ప్యారడైజ్ సినిమా టికెట్ ధరల పెంపు మెమోను పునఃసమీక్షించండి. ఉపసంహరించుకునే విషయాన్ని హోంశాఖ ముఖ్యకార్యదర్శి విచక్షణకే వదిలేస్తున్నాం" అని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఈ కేసులో ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ కౌంటర్లు దాఖలు చేయాలంటూ విచారణను 4 వారాలకు వాయిదా వేశారు.

ప్రేక్షకులతో సినిమా చూస్తా.. అనుమతివ్వాలని సీఎంకు నాని అభ్యర్థన

తాను నటించిన 'ప్యారడైజ్' సినిమా ప్రీమియర్ షోను ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని థియేటర్‌లో ప్రేక్షకులతో కలిసి చూసేందుకు అనుమతి ఇవ్వాలని కథానాయకుడు నాని... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలను ఎక్స్ వేదికగా అభ్యర్థించారు. 'ప్రభుత్వం సూచించిన అన్ని నిబంధనలు, భద్రతా చర్యలను పాటిస్తాం. నా అభ్యర్థనను పరిశీలించగలరు' అని నాని తన పోస్ట్‌లో కోరారు.

# వైభవోపేతంగా చక్రధారుడి చక్రస్నానం

మొదటిపేజీ తరువాయి



తిరుమల: తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవంగా ముగిశాయి. తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాలకు ముగింపుగా చివరి రోజున ఉదయం శ్రీవారి పుష్కరిణిలో చక్రస్నానం (అవభృథం) అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు.

శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం

అంతకుముందు తెల్లవారుజామున 3 నుంచి 6 గంటల వరకు స్వామివారికి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. అనంతరం ఉదయం 6 నుంచి 9 గంటల మధ్య శ్రీ భూవరాహస్వామివారి ఆలయ ముఖమండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం వైఖానస ఆగమోక్తంగా నిర్వహించారు.

# ప్రతి గడపకూ ఆరోగ్య సంరక్షణ..

## ఆయుష్మాన్ భారత్‌పై మోదీ

మొదటిపేజీ తరువాయి

**48.54 కోట్ల ఆయుష్మాన్ కార్డుల జారీ..**

ఆయుష్మాన్ భారత్ పథకం గురించి కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా (జీ్రా ఛీఱఎఝ) మాట్లాడుతూ.. ఇప్పటివరకు 48.54 కోట్ల మంది ప్రజలకు ఆయుష్మాన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న 39 వేలకు పైగా నమోదిత ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో రూ.2 లక్షల కోట్లకు పైగా విలువైన వైద్య సేవలు అందించామన్నారు. పెరుగుతున్న వైద్య ఖర్చుల భారం సామాన్య ప్రజలపై పడకుండా ఉండేందుకు.. సకాలంలో చికిత్స పొందేందుకు వీలుగా ప్రధాని మోదీ దార్శనికతతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాని మోదీ 2018లో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ఝార్ఖండ్‌లో ప్రారంభించారు.

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్ట్ చేయండి:

మొదటిపేజీ తరువాయి

సర్‌పై ఈసీలోనే అసమ్మతి అంటూ కథనాలు.. స్పష్టతనిచ్చిన ఎన్నికల సంఘం

'ఓటు చోరీ.. రాజ్యాంగంపై జరుగుతోన్న ప్రత్యక్ష దాడి. దేశవ్యాప్తంగా జరుగుతోన్న ఈ కార్యక్రమానికి జ్ఞానేశ్ కుమార్ ప్రధాన సూత్రధారి. మోదీ సహా పలువురు ప్రముఖ నేతలు తెర వెనక ఉండి చక్రం తిప్పుతున్నారని ప్రజలకు అర్థమయ్యింది. భాజపా, ఆర్‌ఎస్‌ఎస్, ఈసీ దేశద్రోహానికి పాల్పడ్డాయి. వారు తగిన శిక్ష అనుభవించే రోజు దగ్గరలోనే ఉంది' – రాహుల్ గాంధీ

'జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల ప్రక్రియను బలహీనపరిచారని మీడియా నివేదికలు సూచిస్తున్నాయి. దాని ద్వారానే మోదీ ఎన్నికల్లో గెలుస్తూ వస్తున్నారు. ఈ దారుణాలకు పాల్పడినందుకు జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్టు చేసి, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం. ఆయన నేతృత్వంలో జరిగిన ఢిల్లీ, మహారాష్ట్ర, బిహార్, పశ్చిమ బెంగాల్, హరియాణా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ఎన్నికలను రద్దు చేసి.. మళ్లీ నిర్వహించాలి' –కేజ్రీవాల్

'ఓటు అనేది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు. ఇది మన ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. అటువంటి హక్కులను ప్రజలకు దూరం చేసిన జ్ఞానేశ్ కుమార్‌కు సీఈసీగా కొనసాగే హక్కు లేదు' –కేసీ వేణుగోపాల్

'అక్రమంగా ఓట్లు తొలగించినందకు జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి. ఈ చర్యల వెనుక ఎవరున్నారో విచారించడానికి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి' –కపిల్ సిబల్

'భారత ఎన్నికల సంఘాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడానికి జ్ఞానేశ్ కుమార్‌ను ఎన్నికల సంఘంలోకి భాజపా పంపింది. ఆయన ఎన్ని అక్రమాలు చేస్తున్నా అవి బయటపడకుండా రక్షిస్తోంది. కోట్లాది మంది భారతీయుల ఓటు హక్కును హరించిన సీఈసీకి తగిన శిక్ష విధించాలి' –పవన్ ఖేడా

# ఈసీల నియామకాలపై సుప్రీం ధర్మాసనంలో భిన్నాభిప్రాయాలు

ఎన్నికల సంఘం సీఈసీ , ఈసీల ఎంపిక ప్రక్రియపై దాఖలైన పిటిషన్‌ను విస్తృత ధర్మాసనానికి నివేదించడంపై సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమ్యాయి. ఈ ప్రక్రియ నుంచి సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌ను తప్పించి ఆ స్థానాన్ని ప్రధాని నామినేట్ చేసిన కేంద్ర మంత్రితో భర్తీ చేయాలంటూ 2023లో వెలువడిన చట్టాన్ని సవాలు చేస్తూ పిటిషన్ దాఖలైంది. దీనిని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ విచారించారు.

జస్టిస్ దత్త దీనిపై తీర్పునిస్తూ.. ఎన్నికల సంఘం స్వతంత్రత, తటస్థతలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. స్వేచ్ఛాయుత ఎన్నికలు నిర్వహించేలా 2023లోని చట్టం రాజ్యాంగ ప్రమాణాలను అందుకుంటుందా..? అని సందేహించారు. ఈ ప్రక్రియ కేవలం అలంకారప్రాయంగా మిగిలిపోతుందన్నారు. ఉన్నత స్థాయి ధర్మాసనానికి నివేదించాలన్న ప్రభుత్వ అభ్యర్థనను తిరస్కరించారు. "ఐదు రోజుల పాటు ఈ పిటషన్‌పై వాదనలు విన్నాం. ఏకతాటిపై మాట్లాడి ఉంటే సంస్థాగత సమైక్యత కనిపించేది.. దురదృష్టవశాత్తు భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పాలకులు చట్టానికి లోబడి ఉండాలే కానీ.. చట్టానికి అతీతులు కాదన్నది రాజ్యంగ సూత్రం" అని పేర్కొన్నారు.

ఇక జస్టిస్ దత్తా అభిప్రాయాలతో జస్టిస్ శర్మ విభేదించారు. "ఈ విషయంలో ఓ కీలక న్యాయపరమైన ప్రశ్న ఉంది. దీనిని విస్తృత ధర్మాసనం పరిశీలించాలి" అని పేర్కొన్నారు. ఈ భిన్నాభిప్రాయాల నేపథ్యంలో విషయాన్ని సీజేఐ ఎదుట ఉంచాలని నిర్ణయించారు.

# జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదలకు కర్ణాటక అంగీకారం

మొదటిపేజీ తరువాయి

బెంగళూరు: తెలంగాణలోని జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదలకు కర్ణాటక ప్రభుత్వం అంగీకరించింది. విడతల వారీగా 3 టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు కర్ణాటక సీఎం డీకే శివకుమార్ అంగీకారం తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు ఆ రాష్ట్ర సీఎం, అధికారులతో మరోసారి భేటీ అయ్యారు. జూరాల ప్రాజెక్టు కింద నీటి అవసరాలు, రైతుల సమస్యలను నేతలు డీకే శివకుమార్, ఆ రాష్ట్ర ఇరిగేషన్ అధికారులకు వివరించారు. దీంతో నీటి విడుదలకు కర్ణాటక సీఎం అంగీకారం తెలిపారు.

# తీరం దాటనున్న తీవ్ర వాయుగుండం.. తీర ప్రాంతాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్

మొదటిపేజీ తరువాయి

విశాఖ: కళింగపట్నానికి సమీపంలో ఇవాళ రాత్రి 8 – 12 గంటల మధ్య తీవ్ర వాయుగుండం (షమ్‌ష్ట్రవతీ ఖజూ ఝ్వ)తీరం దాటే అవకాశముందని విశాఖలోని తుపాను హెచ్చరికల కేంద్రం తెలిపింది. తీరం దాటే సమయంలో 50–70 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, తీర ప్రాంతాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్‌కు ఆస్కారముందని పేర్కొంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

కాకినాడ, గంగవరం, విశాఖపట్నం, కళింగపట్నం పోర్టుల్లో అధికారులు మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఇవాళ.. శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాలకు రెడ్ అలర్ట్ చేశారు. విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం జిల్లాకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. గురువారం.. అల్లూరి, ఏలూరు జిల్లాలకు రెడ్ అలెర్ట్, శ్రీకాకుళం విజయనగరం విశాఖ, పార్వతీపురం మన్యం, విశాఖ, అనకాపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు జిల్లాలకు ఎల్లో అలర్ట్, 25న అల్లూరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం సెప్టెంబర్ 24,2026

# కోటిరెడ్డి లాగే ఆలోచించే వ్యక్తి

**హైదరాబాద్ సెప్టెంబర్ 23 జన తెలంగాణ**
ఖైరతాబాద్ లోని విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ భవన్ లో "ఎల్ నినో ఎఫెక్ట్ – సాగునీటిరంగండవ్యవసాయం" అంశంపై జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
నల్లగొండ కు చెందిన ఇంజనీర్ గుర్రం కోటిరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించి,ఆయన సేవలు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా గుర్రం కోటిరెడ్డి మెమోరియల్ అవార్డు గ్రహీతలను సన్మానించి,అవార్డు లు అందజేశారు.

**ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ**

ఇంజనీర్ గుర్రం కోటిరెడ్డి గారి జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పిస్తున్నాను.కోటిరెడ్డి నేను ప్రాతినిథ్యం వహిస్తున్న నల్లగొండ నియోజకవర్గంలో తిప్పర్తి మండల వాస్తవ్యులు..
తిప్పర్తి వెళ్తే కోటిరెడ్డి గుర్తుకు వస్తారు... అని అన్నారు
కోటిరెడ్డి లాగే ఆలోచించే వ్యక్తి రిటైర్డ్ ఇంజనీర్ శ్యామ్ ప్రసాద్ రెడ్డి
నిజాయితీకి మారుపేరు శ్యామ్ ప్రసాద్ రెడ్డి
బ్రాహ్మణ వెల్లెంల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నీళ్లు చూస్తుంటే శ్యామ్ ప్రసాద్ గుర్తుకు వస్తారు....
ఇంజనీర్ విభాగంలో ప్రముఖులైన వీరు నల్గొండ జిల్లాలో పుట్టడం చాలా సంతోషం
తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్ట్ ల నిర్మాణంలో కృషి చేసిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య దగ్గర నుండి ఇంజనీర్లందర్నీ ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నాను
ఇంజనీర్లు లేనిదే దేశం లేదు... వ్యవసాయం రంగంలో





ఇంజనీర్ల పాత్ర చాలా కీలకమైనది
కరోనా లాగే నేడు ఎల్ నినో కరువు పరిస్థితి ఈరోజు రాష్ట్రంలో వచ్చింది
ఎల్ నినో వల్ల వర్షాలు లేక..రైతుల పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నది... కరువును ఎదుర్కునేందుకు ప్రభుత్వానికి మీరందరూ సూచనలివ్వాలి
ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వం ముందుగా తాగునీటికి ప్రాధాన్యత ఇస్తుంది
SLBC సొరంగం ప్రాజెక్ట్ పట్టుబట్టి నాడు వైస్సార్ హయంలో సాధించాను
SLBC సొరంగం పూర్తి చేయడానికి చేస్తున్న ప్రయత్నాల్లో ఇంజనీర్ల పాత్ర కీలకమైనది
సీ.ఈ గా శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి పనులు వేగంగా జరుగుతున్నాయి
SLBC సొరంగ మార్గం పూర్తయితే ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం,గ్రావిటీ పైన రెండు పంటలకు నీళ్లు ఇవ్వవచ్చు
SLBC సొరంగ మార్గం పూర్తి అయితే నా జన్మధన్యం అవుతుంది

అందరు చేసే వృత్తిలో మంచి పేరు తెచ్చుకోవాలి
నా =ఒదీ శాఖ ద్వారా,సీతక్క పంచాయతీ రాజ్ శాఖ ద్వారా మొదటి ఫేజ్ లో 20వేల కోట్లతో నావీ రోడ్లు నిర్మిస్తున్నాం
ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు వేయనున్నాం
ప్రతి గ్రామం నుండి మండలానికి,మండలం నుండి జిల్లా కేంద్రానికి కనెక్టివిటీ పెంచేలా...సింగిల్ లేన్ నుండి డబుల్ రోడ్, ఫోర్ లేన్ నిర్మాణం లక్ష్యంగా పెట్టుకొని ముందుకు వెళు తున్నాం.
అవార్డు గ్రహీతలు:
1.చంద్రమౌళి,చీఫ్ ఇంజనీర్ రిటైర్డ్
2.నరసింహ రెడ్డి,మాజీ అధ్యక్షులు జాతీయ భవనాల అసోసియేషన్
ఈ కార్యక్రమంలో చీఫ్ సైంటిస్ట్ మురళి,ఖీ×జు చైర్మన్రాతీశీట రమణ నాయక్, సెక్రటరీలు వెంకటేశం,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖైరతాబాద్ గణనాథుడిని దర్శించుకున్న డిజిపి సి.వి.ఆనంద్



**ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనాలు జరగాలి : డిజిపి**

**హైదరాబాద్ సెప్టెంబర్ 23 జన తెలంగాణ**
నిమజ్జనాల కోసం భారీ బందోబస్తు.. సమన్వయంతో ఏర్పాట్లుడీజేలు, బాణసంచాకు దూరంగా ఉండాలని ఉత్సవ కమిటీలకు సూచన
హైదరాబాద్, సెప్టెంబర్ 23:
గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేసినట్లు డిజిపి సి.వి. తెలిపారు. గురువారం ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకున్న ఆయన.. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, గణనాథుడి ఆశీస్సులు అందరికీ లభించాలని ఆకాంక్షించారు.

**13 ఏళ్లుగా ఖైరతాబాద్‌తో అనుబంధం....**
సెంట్రల్ జోన్ డీసీపీగా పనిచేసినప్పటి నుంచి ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలతో తనకు 13 ఏళ్ల అనుబంధం ఉందని డిజిపి గుర్తుచేశారు. సుదర్శన్ గారు , ఇప్పుడు వారి కొడుకులు సందీప్ మరియు రాజ్కుమార్ కూతురు వీణా, మహేష్ యాదవ్ ఇతర సభ్యులు వారందరూ శాంతియుతంగా నిమజ్జనాలు చెయ్యడానికి చాలా సహకరిస్తారని తెలియచేసారు.ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు పోలీసు, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**30 వేల మంది పోలీసులతో బందోబస్తు**
పది రోజుల గణేష్ ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయని డీజీపీ తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో నిమజ్జనాలు జరుగుతున్నాయని, రేపు, ఎల్లుండి భారీ సంఖ్యలో నిమజ్జనాలు జరిగే అవకాశం ఉందన్నారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ సీపీలు, ఎస్పీలు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో సుమారు 30 వేల మంది పోలీసులను బందోబస్తు కోసం మోహరించినట్లు వెల్లడించారు.

**అన్ని శాఖల సమన్వయంతో**
నిమజ్జనాల కోసం జీహెచ్ఎంసీ, విద్యుత్, జలవనరులు, ఇతర ప్రభుత్వ శాఖలతో పోలీసుశాఖ సమన్వయంతో పనిచేస్తోందని తెలిపారు. హుస్సేన్‌సాగర్‌తో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో నిమజ్జన ఏర్పాట్లు పూర్తిచేశామని చెప్పారు. ట్యాంక్‌బండ్‌పై అవసరమైన చోట్ల క్రేన్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

**మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు**
నిమజ్జన ఊరేగింపు మార్గాల్లో చోరీలు, మహిళల పట్ల వేధింపులు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు డిజిపి తెలిపారు. షీ టీమ్స్, టాస్క్‌ఫోర్స్ బృందాలను రంగంలోకి దించామని, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు.

**డీజేలు, బాణసంచా వద్దు:**
నిమజ్జన ఊరేగింపుల్లో డీజేలు, బాణసంచా వినియోగంపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలు అమల్లో ఉన్నాయని డిజిపి గుర్తుచేశారు. అధిక శబ్దాలతో ప్రజలు, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఉత్సవ కమిటీలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి డీజేలు, బాణసంచాకు దూరంగా ఉండాలని నిర్ణయించుకోవడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించాలని డిజిపి సూచించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో వినాయక నిమజ్జనోత్సవానికి టీజీఎస్పీడీసీఎల్ ప్రత్యేక ఏర్పాట్లు

**భక్తుల భద్రతే ప్రథమ ప్రాధాన్యత -- విద్యుత్ భద్రతా సూచనలు తప్పనిసరిగా పాటించాలి**
**24 గంటల పాటు అప్రమత్తంగా విద్యుత్ సిబ్బంది -- సీఎండీ జితేష్ వి. పాటిల్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 23: జన తెలంగాణ**
రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న భారీ వర్షాలు మరియు సెప్టెంబర్ 25న జరగనున్న మహా వినాయక నిమజ్జనోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎస్పీడీసీఎల్) ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు సంస్థ ఛైర్మన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ తెలిపారు. వినాయక మండపాలు, ఊరేగింపు మార్గాలు, నిమజ్జన కేంద్రాలు, ప్రధాన కూడళ్లు మరియు జనసమ్మర్ద ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా కొనసాగడంతో పాటు భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించగా, ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క విద్యుత్ భద్రత, నిరంతరాయ సరఫరా మరియు అత్యవసర పరిస్థితులకు తక్షణ స్పందనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించినట్లు సీఎండీ తెలిపారు.
ఈ సందర్భంగా జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, "భారీ వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టీజీఎస్పీడీసీఎల్ అధికారులు, ఇంజనీర్లు, సిబ్బంది 24 గంటల పాటు అప్రమత్తంగా సెప్టెంబర్ 13 నుండి పనిచేస్తున్నారు. గణేష్ మండపాలు, ఊరేగింపు మార్గాలు, నిమజ్జన కేంద్రాల్లో విద్యుత్



సంబంధిత ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాము. భక్తులు కూడా విద్యుత్ భద్రతా సూచనలను తప్పనిసరిగా పాటించి సహకరించాలి" అని కోరారు.
నిమజ్జనోత్సవం సందర్భంగా అన్ని 11 కేవీ మరియు ఎల్టీ విద్యుత్ లైన్లను ప్రత్యేకంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, డిస్ట్రిబ్యూషన్ బాక్సులు, జంక్షన్ పాయింట్లు, ఏబీ కేబుళ్లు మరియు విద్యుత్ పరికరాలను పరిశీలించి అవసరమైన మరమ్మతులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా చెట్ల కొమ్మలు విద్యుత్ లైన్లపై పడకుండా ముందస్తుగా ట్రిమ్మింగ్ పనులు నిర్వహించినట్లు తెలిపారు.
భారీ వర్షాల నేపథ్యంలో తడిసిన చేతులతో స్విచ్‌లు, ప్లగ్‌లు లేదా విద్యుత్ పరికరాలను తాకరాదని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ తీగలు కనిపిస్తే వాటికి దూరంగా ఉండాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు లేదా వీధి విద్యుత్ పరికరాల వద్ద నీరు నిల్వ ఉంటే వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.
భారీ విగ్రహాల ఊరేగింపుల సమయంలో విద్యుత్ లైన్ల ఎత్తు, క్లియరెన్స్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రేన్లు, జేసీబీలు లేదా ఇతర యంత్రాలు ఉపయోగించే సమయంలో సమీప విద్యుత్ లైన్లకు సురక్షిత దూరం పాటించాలని సూచించారు. ఏ ప్రాంతంలోనైనా విద్యుత్ తీగలు కిందకు వాలినట్లు కనిపిస్తే వెంటనే ఆ మార్గాన్ని నివారించి సమాచారాన్ని అందించాలని కోరారు.
ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు శాఖ, జీహెచ్ఎంసీ, ఆర్అండ్‌బీ, ట్రాఫిక్ పోలీసు మరియు ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రధాన నిమజ్జన కేంద్రాలు, ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గ్, సంజీవయ్య పార్క్, ఐడీఎల్ చెరువు, సరూర్‌నగర్ చెరువు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక డ్యూటీ అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు.
విద్యుత్ సంబంధిత అత్యవసర పరిస్థితులు, తీగలు తెగిపడటం, విద్యుత్ అంతరాయం లేదా ప్రమాదకర పరిస్థితులు గమనించిన వెంటనే టీజీఎస్పీడీసీఎల్ టోల్ ఫ్రీ నంబర్ 1912 కు సమాచారం అందించాలని సీఎండీ కోరారు.
వినాయక నిమజ్జనోత్సవం ప్రశాంతంగా, సురక్షితంగా మరియు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వ శాఖలు, మండప నిర్వాహకులు, భక్తులు ప్రజలందరూ సమిష్టిగా సహకరించాలని కోరుతున్నాము. భక్తుల భద్రతతో పాటు నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం టీజీఎస్పీడీసీఎల్ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంది అని జితిష్ వి పాటిల్ తెలిపారు.

# అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో లో జోష్ తో గణనాధుల నిమజ్జన మహోత్సవ వేడుకలు

**ఘనంగా ముగిసిన శ్రీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలు**

**కరీంనగర్ సెప్టెంబర్ 23 జన తెలంగాణ**
నవరాత్రి ఉత్సవాలలో వివిధ రకాల పూజలతో పాటు కార్యక్రమాల నిర్వహణలి
ప్రధానంగా కుంకుమార్చన, లింగార్చన మరియు మహా నైవేద్యం చాలా ఘనంగా వేడుకగా నిర్వహణలి
జయప్రదం చేసిన వారందరికీ శుభాకాంక్షలు మరియు దేవుని యొక్క ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలిలి
దేవదేవుడైనటువంటి గణనాథుని యొక్క నవరాత్రి ఉత్సవాలు చాలా గొప్పగా, వైభవంగా వేద బ్రాహ్మణుల యొక్క మార్గదర్శకమున చాలా విజయవంతంగా నిర్వహించడం జరిగినదని మరియు సిబ్బంది సైతం కార్యక్రమాలు విజయవంతమవ్వడానికి కృషి చేశారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నిర్వహించినటువంటి గణనాధునుల నిమజ్జనోత్సవ వేడుకలకు హాజరై వారు మాట్లాడారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 9 రోజులుగా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లోని గణనాథుడి మండపాలలో వివిధ




రకాల పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో విద్యార్థుల ఉత్సాహం నడుమ నిర్వహించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని ఒ ఆ గణనాధుని ఆశీస్సులతో విద్యార్థులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.
రానున్న రోజుల్లో భగవంతుని యొక్క సంకల్పంతో మరిన్ని పూజ కార్యక్రమాలను నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని ప్రధానంగా గణనాథుని యొక్క పూజలు చేసిన వారికి ఎటువంటి ఆటంకాలు ఉండవని అభివృద్ధికి ఎదురవుతున్నటువంటి ఆటంకాలను సైతం చాలా సులభంగా తొలగించవచ్చని వారు చెప్పారు.
ప్రతి ఒక్కరూ భగవంతుని యొక్క నామస్మరణ చేయాలని మరియు భగవంతుని యొక్క సేవలో తరించాలని చెప్పారు. భగవంతుని యొక్క పూజా కార్యక్రమాలను చేసిన వారికి ఎన్నో లాభాలే కాకుండా ఆరోగ్యంగా ఉంటారని ఒ అభివృద్ధి సైతం శరవేగంగా జరుగుతుందని వారు చెప్పారు. అదే విధంగా భగవంతుని యొక్క సంకల్పంతో ఈ సంవత్సరం కూడా అన్ని ప్రాంగణాల్లో మట్టి గణపతులను ప్రతిష్టించడం జరిగిందని వారు చెప్పారు.
నిమజ్జన మహోత్సవంలో భాగంగా సిబ్బంది చేసినఘనంగా నృత్యాలు ఆకట్టుకున్నాయి మరియు నరేందర్ రెడ్డి గారిని భుజాన ఎత్తుకొని ఆనందాన్ని రెట్టింపు చేశారు విద్యార్థినిలు మేము సైతం గణనాథునికి అద్భుతమైనటువంటి నృత్యాలతో వీడ్కోలు పలికారు.
ప్రాంగణాలు అన్నియు జై బోలో గణేష్ మహరాజ్ కీ, జై జై గణేశా.... బై బై గణేశా నినాదాలతో మారుమ్రోగింది.
ఈ కార్యక్రమంలో పాఠశాలల విద్యా సంస్థల ప్రిన్సిపల్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రభుత్వ ఆయుర్వేదిక్ కళాశాలలో 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు

**జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 23 జన తెలంగాణ**



జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని ఎర్రగడ్డ ప్రభుత్వ ఆయుర్వేదిక్ కళాశాలలో 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు..
ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే సీబీ నవీన్ యాదవ్ హాజరయ్యారు..
సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కళాశాలకు కావాల్సిన మౌలిక వసతులు అన్ని ఏర్పాటు చేస్తామన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య,వైద్యంపై ప్రత్యేక బడ్జెట్ కు దృష్టి సారించారని అన్నారు..
ఈ కార్యక్రమంలో ఆయుష్ డైరెక్టర్ నస్రత్ ఖాన్ డాక్టర్ పరమేష్ నాయక్ అడిషనల్ డైరెక్టర్ వసంత రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# నారాయణఖేడ్ సెక్షన్ పరిధిలో 2 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రం గ్రిడ్‌కు అనుసంధానం

**పునరుత్పాదక ఇంధన వినియోగానికి మరో ముందడుగు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 23: జన తెలంగాణ**
పర్యావరణ హిత విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తూ, పునరుత్పాదక ఇంధన రంగ అభివృద్ధికి టీజీఎస్పీడీసీఎల్ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో నారాయణఖేడ్ సెక్షన్ పరిధిలోని 33/11 కేవీ సంజీవరావుపేట సబ్‌స్టేషన్ వద్ద ఎం/ఎస్ డాకాన్సీ ప్రైవేట్ లిమిటెడ్ (వీ/ు ఋుఎుఅఎు ఞాక్‌. కొ్ం.) సంస్థ ఏర్పాటు చేసిన 2 మెగావాట్ల (వీఐ) సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రం విజయవంతంగా గ్రిడ్‌తో సమకాలీకరణ (ఞుఅఎష్రతీశీఅఱఙ్‌అశీఅ) చేయబడింది.ఈ సందర్భంగా సంస్థ ఏర్పాటు చేసిన సౌర విద్యుత్ ప్లాంట్ నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను రాష్ట్ర విద్యుత్ వ్యవస్థకు అనుసంధానం చేయడం ద్వారా స్వచ్ఛమైన, పర్యావరణ అనుకూల విద్యుత్ ఉత్పత్తికి తోడ్పాటు అందనున్నదని అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సంప్రదాయ ఇంధన వనరులపై ఆధారపడటం తగ్గడంతో పాటు కార్బన్ ఉద్గారాల నియంత్రణకు కూడా దోహదం కానుంది.సౌర విద్యుత్ ఉత్పత్తి



కేంద్రాన్ని గ్రిడ్‌తో అనుసంధానం చేసే ప్రక్రియను టీజీఎస్పీడీసీఎల్ సాంకేతిక బృందం అన్ని భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విజయవంతంగా పూర్తి చేసింది. ప్లాంట్ పనితీరు, రక్షణ వ్యవస్థలు, గ్రిడ్ అనుసంధాన ప్రమాణాలను పరిశీలించిన అనంతరం విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించేందుకు అనుమతులు జారీ చేశారు.
రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సౌర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల ఏర్పాటుకు అనుకూల వాతావరణాన్ని కల్పిస్తోందని అధికారులు తెలిపారు. ఈ తరహా ప్రాజెక్టులు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, హరిత ఇంధన లక్ష్యాల సాధనకు దోహదపడతాయని పేర్కొన్నారు.టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, గ్రిడ్ బలోపేత చర్యలు నిరంతరం చేపడుతున్నామని అధికారులు వెల్లడించారు.సౌర విద్యుత్ వినియోగం పెంపుదల ద్వారా స్వచ్ఛమైన, స్థిరమైన పర్యావరణ హిత విద్యుత్ భవిష్యత్తు సాధ్యమవుతుందని టీజీఎస్పీడీసీఎల్ పేర్కొంది.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం సెప్టెంబర్ 24,2026

# ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిశీలిస్తాం

- కేంద్ర సచివాలయ గ్రూప్--సి ఉద్యోగులకు కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ హామీ
- 12 ఏళ్లలో 23 వేలకుపైగా పదోన్నతులకు ఆమోదం
- ఉద్యోగులకు అనుకూలమైన పని వాతావరణమే ప్రభుత్వ లక్ష్యం



కేంద్ర సచివాలయ గ్రూప్--సి ఉద్యోగులు ఎదుర్కొంటున్న న్యాయమైన సర్వీసు సమస్యలను తగిన సంస్థాగత విధానాల ద్వారా పరిశీలిస్తామని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ హామీ ఇచ్చారు. ఉద్యోగుల పదోన్నతులు, కేడర్ సమీక్ష, కెరీర్ పురోగతికి సంబంధించిన అంశాలపై వారు అందించే సూచనలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.

కేంద్ర సచివాలయ గ్రూప్--సి ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మంగళవారం డాక్టర్ జితేంద్ర సింగ్‌తో సమావేశమయ్యారు. ఉద్యోగులతో తరచూ సమావేశమవుతూ, వారి సమస్యలు--సూచనలను స్వయంగా తెలుసుకుంటున్నందుకు మంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కెరీర్ పురోగతి, కేడర్ సమీక్ష, ప్రస్తుత కేడర్ నిర్మాణం, పరిమిత శాఖాపరమైన పోటీ పరీక్ష (ఎల్‌డీసీఈ) తదితర అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సమావేశంలో డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ఉద్యోగులు ఉత్సాహంగా పనిచేస్తూ తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించేందుకు అనుకూలమైన పని వాతావరణాన్ని కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఉద్యోగులకు అనేక డిమాండ్లు ఉండవచ్చని, వాటిలో న్యాయమైన సమస్యలను సంబంధిత వ్యవస్థల ద్వారా పరిశీలిస్తామని చెప్పారు. సర్వీసు, కేడర్‌కు సంబంధించిన సమస్యలపై ఉద్యోగులు అందించే సూచనలు ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమన్నారు.

### పదోన్నతులపై ప్రత్యేక దృష్టి

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పదోన్నతులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతోందని మంత్రి వెల్లడించారు. గత 12 సంవత్సరాల్లో 23 వేలకుపైగా పదోన్నతులకు మార్గం సుగమం చేసినట్లు తెలిపారు. సకాలంలో కెరీర్ పురోగతి కల్పించడం ద్వారా ఉద్యోగుల్లో ప్రేరణ పెరగడంతోపాటు పరిపాలనా వ్యవస్థ మరింత సమర్థంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.

కేంద్ర సచివాలయం పరిధిలోని 135 మంత్రిత్వ శాఖలు, విభాగాలు, సంస్థల్లో పనిచేస్తున్న 8 వేల మందికిపైగా గ్రూప్--సి ఉద్యోగులకు ఈ సంఘం ప్రాతినిధ్యం వహిస్తోంది. తమ సభ్యుల సర్వీసు నిబంధనలు, పదోన్నతి అవకాశాలు, కెరీర్ పురోగతికి సంబంధించిన సమస్యలను ప్రతినిధులు మంత్రికి వివరంగా తెలియజేశారు.

కేడర్ సమీక్ష, ప్రస్తుత కేడర్ నిర్మాణంలో మార్పులు, పదోన్నతి అవకాశాలను ప్రభావితం చేస్తున్న అంశాలను పరిశీలించాలని ఉద్యోగ సంఘం కోరింది. ఈ సూచనలను తగిన సంస్థాగత యంత్రాంగం ద్వారా పరిశీలిస్తామని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

### ఉద్యోగులతో నిరంతర సంప్రదింపులు

ఉద్యోగులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించడం వల్ల వారి వాస్తవ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కలుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరిస్తూనే, వారు ఉత్సాహంగా పనిచేసే వాతావరణాన్ని సృష్టించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

కేంద్ర సచివాలయ సేవల్లో పదోన్నతుల నిలిచిపోవడాన్ని నివారించేందుకు ప్రభుత్వం ఇటీవల భారీ స్థాయిలో పదోన్నతుల ప్రక్రియ చేపట్టింది. 2022 జూన్ 30న ఒక్కరోజే 8 వేలకుపైగా పదోన్నతులు కల్పించగా, 2022 నుంచి 2024 మధ్య వివిధ గ్రేడుల్లో 16,200కుపైగా పదోన్నతి ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

కేడర్ సమీక్షతోపాటు సర్వీసుకు సంబంధించిన వాస్తవ సమస్యలను ఉద్యోగ ప్రతినిధులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. నిర్మాణాత్మక చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. తమ సమస్యలను నేరుగా వివరించే అవకాశం కల్పించినందుకు ఉద్యోగ సంఘం ప్రతినిధులు డాక్టర్ జితేంద్ర సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# దేశానికి, సమాజానికి ప్రయోజనం చేకూర్చినప్పుడే విద్యకు సార్థకత

- మహారాజా సయాజీరావు విశ్వవిద్యాలయం 75వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



గుజరాత్‌లోని వడోదరలో ఉన్న మహారాజా సయాజీరావు విశ్వవిద్యాలయం 75వ వార్షిక స్నాతకోత్సవానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత 75 సంవత్సరాలుగా ఈ విశ్వవిద్యాలయం విభిన్న విజ్ఞాన రంగాలను సమన్వయం చేసుకుంటూ ప్రగతి పథంలో ముందుకు సాగుతోందని ఆమె ప్రశంసించారు.

ప్రస్తుత ప్రపంచంలో ఏ సమస్యకూ ఒకే విద్యా విభాగం పరిధిలో పరిష్కారం లభించదని రాష్ట్రపతి పేర్కొన్నారు. సమాజం ఎదుర్కొంటున్న కీలక సవాళ్లను పరిష్కరించేందుకు బహుళ విద్యా విభాగాల సమన్వయంతో కూడిన దృక్పథం అవసరమని స్పష్టం చేశారు. శాస్త్రవేత్తలోని జిజ్ఞాస, కళాకారుడిలోని సున్నితత్వం, చరిత్రకారుడి దృక్పథం, ఆర్థికవేత్తలోని లోతైన అవగాహన, సామాజిక శాస్త్రవేత్తలోని సామాజిక చైతన్యం---ఇవన్నీ సమ్మిళితం కావాలని తెలిపారు. ఈ దిశగా మహారాజా సయాజీరావు విశ్వవిద్యాలయం వంటి ఉన్నత విద్యాసంస్థలు నిరంతరం అప్రమత్తంగా, చైతన్యవంతంగా వ్యవహరించాలని సూచించారు.

పట్టాలు అందుకున్న విద్యార్థులు తమ విద్య, జ్ఞానం వెనుక ఉన్న అసలైన లక్ష్యాన్ని ఆత్మపరిశీలన చేసుకోవాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. దేశం, సమాజ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తూ వృత్తి జీవితంలో ముందుకు సాగితే వ్యక్తిగత పురోగతితోపాటు అపారమైన ఆత్మసంతృప్తి కూడా లభిస్తుందని చెప్పారు.

దేశానికి, సమాజానికి ప్రయోజనం చేకూర్చినప్పుడే విద్యకు నిజమైన సార్థకత లభిస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఇంజినీర్లు ప్రజల జీవితాలను మెరుగుపరిచే సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. వైద్యులు తమ వృత్తిని కేవలం ఉపాధిగా కాకుండా సేవగా భావించాలని, శాస్త్రవేత్తలు మానవాళి ప్రయోజనాల కోసం సమస్యలకు పరిష్కారాలను కనుగొనాలని కోరారు. కళాకారులు, రచయితలు సమాజంలోని సున్నితత్వాన్ని, మానవీయ విలువలను మరింత సుసంపన్నం చేయాలని తెలిపారు. పారిశ్రామికవేత్తలు సంపద సృష్టించడంతోపాటు ఉపాధి, అవకాశాలను కల్పించాలని సూచించారు. ఉపాధ్యాయులు వారసత్వాన్ని గౌరవిస్తూ ప్రగతిని స్వీకరించే యువతరాన్ని తీర్చిదిద్దాలని చెప్పారు. ప్రజాజీవితంలో ఉన్నవారు తమ పదవిని అధికారానికి చిహ్నంగా కాకుండా బాధ్యతగా భావించాలని హితవు పలికారు.

2047 నాటికి 'వికసిత భారత్' నిర్మాణమనే జాతీయ లక్ష్యంతో దేశం ముందుకు సాగుతోందని రాష్ట్రపతి తెలిపారు. నాణ్యమైన విద్య, వైద్య సదుపాయాలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చూడటం, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని మానవ సంక్షేమానికి వినియోగించడం, అందరికీ సమాన అవకాశాలు కల్పించడం ఈ లక్ష్యంలో భాగమని పేర్కొన్నారు.

మహిళలు, యువతలోని పూర్తి సామర్థ్యాన్ని దేశాభివృద్ధికి ఉపయోగించుకోవాలని, ప్రతి పౌరుడూ గౌరవప్రదంగా జీవించే అవకాశాన్ని పొందే భారతదేశాన్ని నిర్మించాలని ఆకాంక్షించారు. ఈ లక్ష్యాలను సాధించడంలో విశ్వవిద్యాలయాలు, యువత కీలక పాత్ర పోషించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు.

# ఆంధ్ర ప్రదేశ్ నంది అవార్డుల మహోత్సవం పై క్లారిటీ ఇచ్చిన ఏపీ ఎఫ్డిసి చైర్మన్ భరత్ భూషణ్









ఆంధ్రప్రదేశ్ నంది అవార్డులకు సంబంధించిన కీలక ప్రకటనను ఆంధ్రప్రదేశ్ ఎఫ్డిసి చైర్మన్ భారత భూషణ్ గారు, ఆంధ్రప్రదేశ్ ఎఫ్డిసి ఎండి విశ్వనాథన్ గారు నేడు ప్రకటించడం జరిగింది. గత కొద్ది సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆగిపోయిన నంది అవార్డుల కార్యక్రమానికి సంబంధించిన కొన్ని విషయాలను మీడియా వేదికగా ప్రకటించారు.

ఈ సందర్భంగా ఏపీ ఎఫ్డిసి చైర్మన్ భారత భూషణ్ గారు మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ హృదయపూర్వక నమస్కారం. ఎంతో కాలం నుండి తెలుగు సినీ, టీవీ, నాటక రంగాలు ఎప్పటి నుండో ఎదురుచూస్తున్న ఇన్ని సంవత్సరాల నంది అవార్డులు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో అలాగే నందమూరి బాలకృష్ణ గారి ప్రత్యేక చొరవతో నంది అవార్డులు అందచేయనున్నారు. గతంలో ప్రకటించినట్లు 2012 నుండి 2016 వరకు ప్రకటించిన అవార్డులకు బహుమతి ప్రధానం ఉంటుంది. 2017 నుండి 2024 వరకు ఒక్కొక సంవత్సరానికి 4 అవార్డు లెక్కన అందచేయడం ఉంటుంది. 2025 అవార్డులు తాజాగా చూసి అందచేయనున్నారు. అలాగే గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎన్టీఆర్ అవార్డులు, రివార్డులు కూడా డిసెంబర్ 25 నాటికి ఇవ్వనున్నారు. టివి, నాటక రంగానికి కూడా ఇదే తరహాలో ఇవ్వనున్నారు. ఈరోజు దీనికి సంబంధించిన నోటిఫికేషన్ అన్ని రంగాలకు విడుదల చేసి అక్టోబర్ 12 నాటికి అన్ని అప్లికేషన్స్ వచ్చాక అక్టోబర్ 2వ వారంలో జ్యూరీ, కమిటీ వెల్లడిస్తాము. గత 3 నెలలుగా దీనికి సంబంధించిన వర్క్ చేస్తూ వచ్చాము. ఈ సమయంలో తెలుగు సినిమాలకు ప్రాముఖ్యత ఇస్తున్నాము. సింగిల్ విండో విధానం కూడా రానున్న 20 నుండి 30 రోజులలో అనౌన్స్ చేస్తాము" అన్నారు.

ఏపీ ఎఫ్డిసి ఎండి విశ్వనాథన్ గారు మాట్లాడుతూ... "దీనికి సంబంధించి అవార్డుల లెక్కలు ఉన్నాయి. ప్రతి అవార్డు సంబంధించిన వివరాలు వివరంగా తగిన వెబ్సైట్లో ఉంటాయి. 2012 నుండి 2016 వరకు అవార్డ్స్ ప్రకటించినప్పటికీ ఆ అవార్డులను అందజేయలేదు. ఫిలింలో సుమారు 288 అవార్డులు, 51 జ్యూరీ అవార్డులు అలాగే టీవీ రంగంలో 330 అవార్డులు, 54 జ్యూరీ అవార్డులు ఉన్నాయి. పాత అవార్డులు ఇచ్చి, 2017-2024 అవార్డులు ప్రకటించలేదు. కాబట్టి ఒకొక సంవత్సరానికి 4 అవార్డులను ఇవ్వనున్నాము. ఫస్ట్ బెస్ట్, సెకండ్ బెస్ట్ అలాగే రెండు జ్యూరీ అవార్డులను ఇవ్వనున్నాను. ఆ తర్వాత సంవత్సరం నుండి పూర్తిస్థాయిలో అవార్డులను అందజేస్తాము. 2011 తర్వాత నంది అవార్డులను ఇప్పుడే ప్రారంభిస్తున్నాను. ఎంతో ప్రెస్టేజ్ గల ఈవెంట్ తెలుగు ప్రజలకు మర్చిపోవాలని ఒక అనుభవం. ప్రభుత్వం ఈ కార్యక్రమం చేసేందుకు సిద్ధమైంది. భరత్ భూషణ్ గారు చైర్మన్ గా, తోటి మెంబర్ల సహకారంతో అలాగే చంద్రబాబు నాయుడు గారు, పవన్ కళ్యాణ్ గారు, కందుల దుర్గేష్ గారు, నందమూరి బాలకృష్ణ గారు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం మంచి విజయం సాధించబోతుంది. ఈ కార్యక్రమాన్ని అమరావతి ప్రాంతంలో అలాగే టీవీ అవార్డులను తిరుపతిలో చేయనున్నారు" అన్నారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో వసుంధరాదేవి

- ఎస్వీబీసీ చైర్మన్ శ్రీధర్‌వర్మకు అభినందనలు



తిరుమలలో వైభవంగా జరుగుతున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ప్రముఖ సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధరాదేవి బుధవారం పాల్గొన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్వీబీసీ చైర్మన్ బి. శ్రీధర్‌వర్మ తన కుటుంబ సభ్యులతో కలిసి వసుంధరాదేవిని మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆశీస్సులు పొందారు. ఎస్వీబీసీ చైర్మన్‌గా ఎన్నికైన శ్రీధర్‌వర్మను ఆమె అభినందించి, బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

శ్రీధర్‌వర్మ వసుంధరాదేవి కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నందమూరి కుటుంబంపై శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. శ్రీధర్‌వర్మతోపాటు ఆయన కుటుంబ సభ్యులను కలుసుకోవడం పట్ల వసుంధరాదేవి సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ముద్దాడ రవిచంద్ర, జేఈవో శరత్, చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీకృష్ణ, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌తోపాటు పలువురు పాలకమండలి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## ముషీరాబాద్ వీధిలో మహాగణపతి మండపం

### గణేష్ మండపాలలో ఘనంగా పూజలు







ముషీరాబాద్ లోని కళాధర్ నగర్ కాలనీ వీధిలో కళాధర్ యూత్ అసోసియేషన్మెట్టు వాసు( శ్రీనివాస్ కుమార్), ఆధ్వర్యంలో వినాయక మండపం ఘనంగా నిర్వహించారువినాయక చవితి సందర్భంగా గణనాధునికి అత్యంత భక్తి భవంతో అసోసియేషన్ నెంబర్ బస్తీ వాసులు పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్ మెట్టు వాసు మాట్లాడుతూ మా ఈ కాలనీలో కొన్ని సంవత్సరాలుగా గణనాధుని నవరాత్రులు ఉత్సవాలు మరియు అన్నదానము ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ మరియు స్థానిక మాజీ కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్, సందర్శించారు, అసోసియేషన్ టీం మెంబర్స్, (జనరల్ సెక్రటరీ) నాగరాజు, నాగుల నరేందర్ (వైస్ ప్రెసిడెంట్)అజయ్, వీరు, వెంకుల్, కేదర్, ప్రవీణ్, మోహన్ రాజ్, ఓంకార్, రాకేష్, ఓంకార్ రూపేష్, బాంధవీమరియు పలువురు ప్రముఖులు బస్తీ వాసులు పాల్గొన్నారు.

## మెట్టుగూడ వీధిలో మహాగణపతి మండపం

### సికింద్రాబాద్ రిపోర్టర్ రాజు
### గణేష్ మండపాలలో ఘనంగా పూజలు

మెట్టుగూడ లోని శ్రీ మూషిక ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి, ఆధ్వర్యంలో వినాయక మండపం ఘనంగా నిర్వహించారు

వినాయక చవితి సందర్భంగా గణనాధునికి అత్యంత భక్తి భవంతో అసోసియేషన్ నెంబర్ బస్తీ వాసులు పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీమ్ మెంబర్స్ మనితేజ్, ప్రణయ్, తనోజ్ కుమార్, కౌశిక్, ఆకర్ష , శివకుమార్, శివ, చైతన్య మాట్లాడుతూ మా ఈ కాలనీలో మేము గణనాధుని నవరాత్రులు ఉత్సవాలు మరియు అన్నదానము ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమానికి అసోసియేషన్ టీం మెంబర్స్, మరియు పలువురు ప్రముఖులు బస్తీ వాసులు పాల్గొన్నారు.

## ఐక్యతకు ప్రతీక వినాయక చవితి.. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

### నందిగామ మండలంలో కోలాహలంగా గణేష్ నిమజ్జన మహోత్సవాలు

నందిగామ మండలం వ్యాప్తంగా వినాయక నిమజ్జన వేడుకలు అత్యంత కోలాహలంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు చంద్రాయన్ గూడ.చేగూర్. వీర్లపల్లి.అంతిరెడ్డి గూడ.బండోనిగూడ. గ్రామాలలో 9 రోజుల పాటు ఘనంగా వైభవంగా పూజలందుకున్న బొజ్జ గణపయ్య (విగ్నేశ్వరుడు) స్వామి నిమజ్జన శోభాయాత్రకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

ఈ నిమజ్జన మహోత్సవాల లో అన్నప్రసాద వితరణ కార్యక్రమాలకు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను తిలకించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ...


వినాయక చవితి ఉత్సవాలు కులమతాలకు అతీతంగా సమాజంలో ఐక్యతను సోదరభావాన్ని పెంపొందిస్తాయి. తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న విఘ్నేశ్వరుడు ప్రజలందరి జీవితాల్లోని విఘ్నాలను తొలగించి సుఖసంతోషాలు నింపాలని ఆ విఘ్నేశ్వరుని కోరుకుంటున్నామని అన్నారు

ఈ కార్యక్రమంలో

వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు.ఉప సర్పంచ్ నాగయ్య.చేగూర్ కాంటెస్ట్ సర్పంచ్ బంటారం మల్లేష్ గౌడ్.నాయకులు శ్రీనివాస్ రెడ్డి.ఆల్వాల్ రెడ్డి. నవాజ్ రెడ్డి. బండి మల్లేష్. మహేందర్. తప్పుడు కృష్ణ శ్రీరామ్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూరాల నీటి విడుదలకు కృషి చేసిన మంత్రులకు రైతుల ఘన స్వాగతం

**హైదరాబాద్ సెప్టెంబర్ 23 జన తెలంగాణ**



కర్ణాటక ముఖ్యమంత్రితో మాట్లాడి ఎగువ నుండి జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదల జరిగేలా కృషి చేసిన రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే లు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి లకు రైతులు ఘన స్వాగతం పలికారు. శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న మంత్రులను రైతులు పూల బొకేలు అందజేసి, శాలువాలు కప్పి సత్కరించారు.

జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదల కోసం రైతుల తరఫున మంత్రులు చేసిన చొరవకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. సాగునీటి కోసం ఎదురుచూస్తున్న ఆయకట్టు రైతులకు నీరు అందేలా చర్యలు తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని వెంటనే స్పందించిన మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వేయి స్తంభాల దేవాలయంలో 40 ఏళ్ల సంప్రదాయం..

# వైభవంగా ఉత్తిష్ఠ గణపతి శ్రీచక్రస్నానం

- కాకతీయుల కట్టడాలు ప్రపంచానికే ఆదర్శం: తనికెళ్ల భరణి
- వేయి స్తంభాల గుడి అభివృద్ధికి చర్యలు: గుండు సుధారాణి
- భక్తుల కోలాహలం మధ్య గణపతి నిమజ్జన వేడుకలు
- ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ : వేదమంత్రాల మధ్య గంగమ్మ ఒడిలో గణపయ్య





చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. పది రోజులపాటు విశేష పూజలు అందుకున్న ఉత్తిష్ఠ గణపతికి గణపతి అథర్వణ శీర్ష మూలమంత్ర యుక్తంగా పూజలు నిర్వహించి, కలశ ఉద్వాసన అనంతరం ఐరావత వాహనంపై పల్లకి సేవ నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, మహిళల మంగళహారతులు, వేదమంత్రోచ్ఛారణల మధ్య స్వామివారిని ప్రాచీన కోనేరు వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. గత 40 సంవత్సరాలుగా కొనసాగుతున్న సంప్రదాయం ప్రకారం ఆగమశాస్త్రానుసారం ప్రాచీన కోనేరులో గంగమ్మ ఒడిలో ఉత్తిష్ఠ గణపతికి శ్రీచక్ర స్నానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి భక్తులపై గంగాజలాన్ని చల్లారు. పల్లకి సేవలో తనికెళ్ల భరణి

ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, సినీ రచయిత, గాయకుడు తనికెళ్ల భరణి ములుగు--ఏటూరునాగారం ప్రాంతాల్లో షూటింగ్ నిమిత్తం వచ్చిన సందర్భంగా వేయి స్తంభాల దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకతీయుల నిర్మాణాలు, వారు ప్రజలకు అందించిన సేవలు ప్రపంచానికి ఆదర్శమని అన్నారు. కరువు కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడంతో పాటు రైతుల సాగు, తాగునీటి అవసరాల కోసం కాకతీయులు చెరువులు, నీటి వనరులను అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. శ్రీచక్ర స్నానంలో కుడా చైర్మన్ దంపతులు

నూతనంగా నియమితులైన కుడా చైర్మన్ గుండు సుధారాణి, ఆమె భర్త గుండు ప్రభాకర్ దేవాలయాన్ని సందర్శించగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రాచీన కోనేరులో జరిగిన శ్రీచక్ర స్నానంలో దంపతులు పాల్గొన్నారు. వందలాది మంది భక్తులు మహాగణపతి ధ్వజాలు, జెండాలను స్వీకరించి "గణపతి బప్పా మోరియా" అంటూ నినాదాలు చేశారు. భక్తులు తీసుకొచ్చిన మట్టి గణపతి విగ్రహాలను ప్రాచీన కోనేరులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ గుండు సుధారాణి మాట్లాడుతూ తాను నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌తో కలిసి వేయి స్తంభాల దేవాలయ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి అందుబాటులో ఉన్న నిధులను వినియోగించి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆలయ ముందుభాగంలోని ఇళ్ల విషయంలో గతంలో న్యాయస్థానాలను ఆశ్రయించిన గృహ యజమానులతో చర్చించి, వారికి నష్టపరిహారం చెల్లించి ఇళ్లను తొలగించి అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వరంగల్‌కు విమానాశ్రయం రావడం, నగర అభివృద్ధి నేపథ్యంలో ట్రైసిటీని సమగ్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాకతీయుల చారిత్రక కట్టడాలను పర్యాటక పరంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తాను తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యురాలిగా ఉన్న సమయంలో ఉత్సవాల అనంతరం శ్రీచక్ర స్నానం నిర్వహించేవారని, అదే సంప్రదాయాన్ని వేయి స్తంభాల దేవాలయంలో చూడటం ఆనందంగా ఉందని సుధారాణి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో డి.అనిల్ కుమార్, ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, మణికంఠ శర్మ, ప్రణవ్, శ్రవణ్, కాసిలింగాచారి, వేముగంటి దత్తు శర్మ, సేవా సమితి సభ్యులు కట్ల రాజు, గరిగే అశోక్, కంజుల మహేష్, వంశీ, ప్రభాకర్ గౌడ్, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఎయిర్‌పోర్టుకు శ్రీ జగద్గురు రేణుకాచార్యుల పేరు ప్రతిపాదన

- మామునూరు విమానాశ్రయానికి నామకరణం చేయాలని శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి విజ్ఞప్తి






వరంగల్ మామునూరు విమానాశ్రయం రూపుదిద్దుకుంటుండటం సంతోషకరమైన విషయమని హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్వర్ణ నంది పురస్కార గ్రహీత, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం పొందిన శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి అన్నారు. మామునూరు విమానాశ్రయం అభివృద్ధి ద్వారా వరంగల్ ప్రజల భవిష్యత్తుకు ఉజ్వల బాటలు వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ మామునూరు విమానాశ్రయం అందుబాటులోకి వస్తే వరంగల్ ప్రాంతానికి విమాన రాకపోకలు పెరిగి ఆర్థిక, పారిశ్రామిక, పర్యాటక, విద్యా రంగాల అభివృద్ధికి మరింత అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. వరంగల్‌కు చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పేరును విమానాశ్రయానికి పెట్టడం ద్వారా ఈ ప్రాంత వారసత్వాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పే అవకాశం ఉంటుందని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాకలో వెలసిన శ్రీ జగద్గురు రేణుకాచార్యుల పీఠానికి విశిష్టమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉందని ఆయన తెలిపారు. శ్రీ జగద్గురు రేణుకాచార్యుల స్వయంభు పంచాచార్య పీఠం వీరశైవ సంప్రదాయంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని పేర్కొన్నారు. జగద్గురు రేణుకాచార్యులు దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక సేవలను అందించిన మహనీయులుగా వీరశైవ సంప్రదాయంలో గౌరవింపబడుతున్నారని తెలిపారు. అలాంటి మహనీయుని పేరును అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయానికి పెట్టడం ద్వారా తెలంగాణ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేయవచ్చని అన్నారు. అందువల్ల వరంగల్ మామునూరు విమానాశ్రయానికి ‘శ్రీ జగద్గురు రేణుకాచార్య ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్’గా పేరు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వానికి శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించి, కొలనుపాక శ్రీ జగద్గురు రేణుకాచార్యుల పీఠం ప్రాశస్త్యాన్ని గుర్తిస్తూ తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. మామునూరు విమానాశ్రయం అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేసి వరంగల్ ప్రజలకు త్వరితగతిన విమాన ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. విమానాశ్రయానికి శ్రీ జగద్గురు రేణుకాచార్యుల పేరు పెట్టడం ద్వారా వరంగల్ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. మహేష్, వంశీ, ప్రభాకర్ గౌడ్, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

- చలో యాదగిరిగుట్టకు తరలిరావాలి : పుట్ట ప్రతాప్





ఈ నెల 27న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ‘చలో యాదగిరిగుట్ట’ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిదశ, మలిదశ తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొన్న రాష్ట్రంలోని ప్రతి ఉద్యమకారుడు యాదగిరిగుట్టలో జరిగే 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఉద్యమకారులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరలోనే నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉద్యమకారులు తమ హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందని, వారి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు పుట్ట ప్రతాప్, జూపాక శ్రీనివాస్, మర్రి అమరేందర్, మేకల రాజయ్య, వంగ రమేష్, మేకల రాజకుమారి, కమలాబాయి, రాధమ్మ, వజ్రమ్మ, విజ్జమ్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల్లో మైనంపల్లి పర్యటన.. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్ బాగ్, గౌతమ్ నగర్ డివిజన్లలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్థానిక నాయకులతో కలిసి వివిధ వినాయక మండపాలను సందర్శించారు. మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సంపత్ ఆధ్వర్యంలో మహావీర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మైనంపల్లి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం రాజీవ్ గాంధీ నగర్, గౌతమ్ నగర్ తదితర ప్రాంతాల్లో స్థానికులు ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో మాట్లాడి ఉత్సవ ఏర్పాట్లను తెలుసుకున్నారు.



ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, బి-బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, పిట్టల శ్రీనివాస్, ఎస్.ఆర్. ప్రసాద్, జీడీ సత్యనారాయణ గౌడ్, డివిజన్ అధ్యక్షులు సత్యమూర్తి, వైనాల ప్రవీణ్, వినోద్ యాదవ్, రాందాస్, సంతోష్ ముదిరాజ్, రామచందర్, సత్యనారాయణ, పార్థసారథి, వెంకన్న, సిరిగిరి రాజు, వినయ్ గౌడ్, ఏ. కొండచారి, రాజు, రవీందర్, శారద, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్‌కు పిల్లలను దూరంగా ఉంచాలి

- అధిక స్క్రీన్ టైమ్‌తో పిల్లల అభివృద్ధిపై ప్రభావం



నాంపల్లి: పిల్లలు ఏడుస్తున్నారని మారాం చేస్తున్నారని వెంటనే మొబైల్ ఫోన్ చేతికి ఇచ్చే అలవాటును తల్లిదండ్రులు మానుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చిన్నారులు ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లు టీవీల ముందు గడపడం వల్ల వారి మాటతీరు ప్రవర్తన ఇతరులతో కలిసిమెలిసి ఉండే విధానంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

అధిక స్క్రీన్ టైమ్ కారణంగా కొంతమంది పిల్లల్లో మాటలు ఆలస్యంగా రావడం పిలిచినా స్పందించకపోవడం ఇతరులతో కలవడానికి ఆసక్తి చూపకపోవడం విచిత్రమైన ప్రవర్తన కనిపించడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని చెబుతున్నారు. వీటిని కొన్నిసార్లు వర్చువల్ ఆటిజంగా పేర్కొంటున్నప్పటికీ ఇటువంటి లక్షణాలు కనిపించినంత మాత్రాన ఆటిజంగా నిర్ధారించలేమని నిపుణులు సూచిస్తున్నారు.

పిల్లలను మొబైల్ టీవీలకు దూరంగా ఉంచడంతో పాటు తల్లిదండ్రులు వారితో ఎక్కువ సమయం గడపాలని వైద్యులు సూచిస్తున్నారు. పిల్లలతో మాట్లాడటం ఆటలు ఆడించడం కథలు చెప్పడం పుస్తకాలు చదివించడం కుటుంబ సభ్యులతో కలిసి సమయం గడిపేలా చేయడం ద్వారా వారి మానసిక భాషా సామాజిక వికాసానికి తోడ్పడవచ్చని పేర్కొంటున్నారు. పిల్లల్లో మాటల అభివృద్ధి ఆలస్యం స్పందనలో మార్పులు లేదా ఇతర అసాధారణ లక్షణాలు నిరంతరం కనిపిస్తే ఆలస్యం చేయకుండా బాల వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

## మెడికల్ సిట్ విద్యార్థిని సన్మానించిన ఉపాధ్యాయులు

మొదటి ప్రయత్నంలోనే మెడికల్ సీటు సాధించి లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్ విద్యార్థికి సన్మానం

లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్ లో నర్సరీ నుండి 10వ తరగతి, బాజా- 2024 .విద్యార్థి ఈ.ప్రజ్ఞాన్ రెడ్డి. నీట్. 2026 లో ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ లో 293 ఖఅని సాధించి ప్రభుత్వ కళాశాల రాజన్న సిరిసిల్ల జిల్లాలో సీటు సాధించాడు. మొదటి ప్రయత్నంలోనే వీదీదీూ సీటు సాధించిన ప్రజ్ఞాన్ రెడ్డిని పాఠశాల యాజమాన్యం శాలువాతో సత్కరించి, తల్లిదండ్రులు శ్వేత-రామకృష్ణారెడ్డిలను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ చుక్క అల్లాజీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో కూడా మంచి నాణ్యమైన విద్యనందించే పాఠశాలల్లో లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్ కూడా ముందుంటుందని అన్నారు.

గత 25 సం॥రాలుగా ఎంతోమంది విద్యార్థుల ఉజ్వల




భవిష్యత్తును తీర్చిదిద్దిన ఘనత తమ లిటిల్ స్కాలర్స్ విద్యాసంస్థలదని తెలిపారు.

ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సావిత్రి, ప్రిన్సిపల్ చెన్నయ్య గౌడ్, ఉపాధ్యాయులు శివలింగం హైమవతి, శ్రీజన్య, స్వాతి, స్వప్న తదితరులు అభినందించారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక మండపాలసందర్శన

- కో ఆప్షన్ సభ్యులు చుక్క అల్లాజీ గౌడ్.



ఆమనగల్ మున్సిపల్ మరియు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మున్సిపాల్ కో ఆప్షన్ సభ్యులు చుక్క అల్లాజి గౌడ్. సందర్శించారు.

ఈ సందర్భంగా అమనగల్ మున్సిపాలిటీలోని వినాయక మండపాలను దర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.

ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వినాయకుడిని ప్రార్థించినట్లు అల్లాజీ గౌడ్. తెలిపారు. పండుగల సందర్భంగా గ్రామాల్లో ఐక్యతను చాటుతూ భక్తి, సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమాంలో కో ఆప్షన్ సభ్యులు చుక్క అల్లాజిగౌడ్ సావిత్రి. అడారపు వెంకటేష్ స్పందన. తాళ్ల శేఖర్. తాళ్ల రమణ. గడిగే రవి. సాయి చారి. మహేష్. నరేష్. తదితరులు పాల్గోన్నారు

## 11వ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు



11వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా బుధవారం ఆమనగల్ ప్రభుత్వ హోమియో డిస్పెన్సరీలో డా. శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆయుర్వేద దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ మహేష్. వారితోపాటు మంగళపల్లి ఉపసర్పంచ్ శ్రీను, సిహేచ్ సి వైద్యులు డా. ఊర్మిళ, డా. స్వాతి, ఫార్మసిస్టులు సత్యమ్మ, ఇందిర, హేచ్ఈవో. తిరుపతి రెడ్డి, ఉమాపతి, లక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ వేణు, తోట నందు, కాంతి సాయి, శ్రీను, నరేష్, గోపాల్ రెడ్డి, సాయి తదితరులు పాల్గోన్నారు.

## భారీ వర్ష సూచనలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎంపీడీవో సంకీర్త్.




రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పినపాక మండల వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో సంకీర్త్ ప్రజలందరికీ భద్రతా సూచనలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం నందు మాట్లాడుతూ ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, కల్వర్టులు, లోతట్టు వంతెనల వద్దకు ఎవరూ వెళ్లకూడదని, ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలతో నీటి ప్రవాహాలను దాటే ప్రయత్నం ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని తెలిపారు. వర్షాలకు తడిసి బలహీనపడిన మట్టి గోడలు, పాత ఇళ్లలో నివాసం ఉండేవారు వెంటనే అప్రమత్తమై ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సూచించిన సురక్షిత ప్రాంతాలకు, ప్రభుత్వ భవనాలలో ఆశ్రయం పొందవచ్చని సూచించారు. తెగిపడిన విద్యుత్ తీగలను, నీటిలో మునిగిన ట్రాన్స్‌ఫార్మర్లను, వర్షపు నీటిలో నిలిచిన విద్యుత్ స్తంభాలను తాకవద్దని, పశువులను విద్యుత్ స్తంభాల వద్ద కట్ట రాదని, విద్యుత్ ప్రమాదం జరిగితే, ఆ శాఖ అధికారులకు లేదా పంచాయతీ సిబ్బందికి సమాచారం ఇవ్వవచ్చని సూచించారు. వరద నీరు తాగునీటి వనరులలో చేరే ప్రమాదం ఉన్నందున, వ్యాధులు ప్రబలకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగడ సురక్షితమని ,పిల్లలను చెరువులు, వాగులు, గుంతల వద్దకు పోనీయకుండా, పశువులను ఎత్తైన, సురక్షిత ప్రదేశాలలో ఉంచటం మేలని తెలిపారు. ప్రజలు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అధికారుల సూచనలు పాటించాలని, పిల్లలు, వృద్ధుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు కోరారు. మీ గ్రామంలో ఏదైనా ఆపద లేదా అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ లేదా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటుచేసిన 6303381852 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

గురువారం సెప్టెంబర్ 24,2026

# 100 డాలర్ల దిగువకు క్రూడ్.. లాభాల్లో ముగిసిన సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రాణించాయి (ఠశీఎని ఝతీనెవ్). ఐరాస 81వ సర్వ ప్రతినిధి సభ సమావేశం సందర్భంగా అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు జరగడం, ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచింది. మెటల్, రియాల్టీ, ఎఫ్ఎంసీజీ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో సూచీలు లాభాల్లో ముగిశాయి.

సెన్సెక్స్ ఉదయం 74,648.32 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,529.08) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా సూచీ లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో ఓ దశలో 74,973.74 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 299.17 పాయింట్లు లాభపడి 74,828.25 వద్ద ముగిసింది. నిఫ్టీ 117.80 పాయింట్లు పెరిగి 23,446.80 వద్ద స్థిరపడింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.74గా ఉంది.

### 5 రోజులు బ్యాంకింగ్ సేవలు ఉండవా?

సెన్సెక్స్ 30లో టాటాస్టీల్, బజాజ్‌ఫైనాన్స్, ఐటీసీ, అల్ట్రాటెక్‌సిమెంట్, పవర్ గ్రిడ్, ఎల్అండ్‌టీ షేర్లు లాభపడ్డాయి. హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, టీసీఎస్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 99.06 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్స్ ధర 4,316.53 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



# లిస్టింగ్‌లో అదరగొట్టిన ఎస్ఎస్ రిటెయిల్స్.. 51% ప్రీమియంతో ఎంట్రీ

ఎస్ఎస్ రిటెయిల్ లిమిటెడ్ బుధవారం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో అదరగొట్టింది. మదుపర్లకు లాభాలను అందించింది. ఇష్యూ ధర రూ.424తో పోలిస్తే.. దాదాపు 51 శాతం ప్రీమియంతో కంపెనీ షేర్లు లిస్టయ్యాయి.

కంపెనీ షేర్లు ఇష్యూ ధరతో పోలిస్తే.. బీఎస్ఈలో 50.73 శాతం ప్రీమియంతో రూ.639.10 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. ఎన్ఎస్ఈలోనూ 47.16 శాతం ప్రీమియంతో రూ.624 వద్ద లిస్టయ్యాయి. లిస్టింగ్ తర్వాత కూడా షేర్లు రాణించాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో 53.60 శాతం లాభంతో రూ.692.70 వద్ద ట్రేడవుతున్నాయి. ఈ కంపెనీ ఐపీఓ సెప్టెంబర్ 16న ప్రారంభమై.. 18న ముగిసింది. ఈ ఐపీఓకు మదుపర్ల నుంచి అనూహ్య స్పందన లభించింది. పబ్లిక్ ఇష్యూ చివరి నాటికి 103.30 రెట్ల సబ్‌స్క్రిప్షన్ నమోదు చేసింది.

### లిస్టింగ్ తర్వాత కోలుకున్న హీరో మోటార్ షేర్లు

ఆటో విడిభాగాల తయారీ కంపెనీ హీరో మోటార్స్ షేర్లు కూడా బుధవారం స్టాక్ మార్కెట్‌లో ఎంట్రీ ఇచ్చాయి. మొదట కంపెనీ షేర్లు నిరాశపరిచినా.. ఆ తర్వాత కోలుకున్నాయి. ఇష్యూ ధర రూ.84 కాగా, 2 శాతానికి పైగా నష్టంతో కంపెనీ షేర్లు లిస్టయ్యాయి. బీఎస్ఈలో 2.26 శాతం నష్టంతో రూ.82.10 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. ఎన్ఎస్ఈలోనూ 2.38 శాతం నష్టంతో రూ.82 వద్ద ప్రారంభమయ్యాయి. లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు కోలుకున్నాయి. 17 శాతం లాభంతో రూ.98.51 వద్ద ట్రేడయ్యాయి. సెప్టెంబర్ 16-18 మధ్య వచ్చిన ఈ ఐపీఓకు మోస్తరు స్పందన లభించింది. పబ్లిక్ ఇష్యూ చివరి నాటికి 6.66 రెట్ల సబ్‌స్క్రిప్షన్ అందుకుంది.

# చమురు కంపెనీలకు రోజుకు 530 కోట్ల నష్టం!



దిల్లీ: అంతర్జాతీయంగా పెరిగిన క్రూడాయిల్ ధరలతో ప్రభుత్వరంగ చమురు కంపెనీలు భారీ నష్టాలు ఎదుర్కొంటున్నాయి. ధరలు పెరిగినా పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా ఉండడం నష్టాలకు కారణమని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా పేర్కొంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ లీటరు పెట్రోల్‌పై రూ.8, డీజిల్‌పై రూ.9 చొప్పున నష్టపోతున్నాయని తెలిపింది. ఒక్కో ఎల్‌పీజీ సిలిండర్‌పై రూ.300 నష్టం వస్తోందని ఇక్రా పేర్కొంది. ఈ లెక్కన ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రతిరోజూ రూ.530 కోట్లు నష్టాల్ని చవిచూస్తున్నాయని తెలిపింది.

పశ్చిమాసియా ఉద్రిక్తతలు, సరఫరా అంతరాయాల కారణంగా చమురు ధరలు ఇటీవల కాలంలో మళ్లీ భగ్గుమన్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య మళ్లీ ఘర్షణలు, సౌదీ అరేబియా తన ఈస్ట్-వెస్ట్ పైప్‌లైన్‌ను మూసివేయడం, ఎర్ర సముద్రంలో హూతీల దాడులు పెరగడం ఇందుక్కారణం. దీంతో సెప్టెంబర్ 21 నాటికి భారత్ దిగుమతి చేసుకునే క్రూడాయిల్ బాస్కెట్ బ్యారెల్‌కు 117.4 డాలర్లకు చేరింది. 2025-26లో సగటున బ్యారెల్ ఈ మొత్తం 66 డాలర్లుగా ఉంది. ఈ కారణంగా 2026-27 ఆర్థిక సంవత్సరంలో అధిక క్రూడ్, ఉత్పత్తి ధరలు ఆయిల్ కంపెనీల రాబడులపై ప్రభావం పడుతుందని ఇక్రా పేర్కొంది.

# అంబానీని దాటేసిన అదానీ.. దేశంలో అత్యంత సంపన్నుడిగా అగ్రస్థానం



దేశంలో అత్యంత సంపన్నులుగా గౌతమ్ అదానీ , ఆయన కుటుంబం నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ , ఆయన కుటుంబాన్ని దాటేసి అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ మేరకు వీ3వీ హురున్ ఇండియా రిచ్ లిస్ట్- 2026 (ఎబతీబఅ =అఎష్ట్ర ాఅఙర్) వెల్లడించింది. అదానీ ఆదాయం 13 శాతం పెరిగి రూ.9.23 లక్షల కోట్లకు చేరింది. ముకేశ్ అంబానీ ఆదాయం 10 శాతం తగ్గి రూ.8.63 లక్షల కోట్లుగా నమోదైంది. అంబానీతో పోలిస్తే అదానీ ఆదాయ పరంగా రూ.59,400 కోట్ల ఆధిక్యంలో ఉండటం గమనార్హం.

ఆర్సెలర్ మిత్తల్‌కు చెందిన ఎల్.ఎన్.మిత్తల్ ఆయన కుటుంబం ఈ జాబితాలో మూడో స్థానంలో నిలిచింది. మిత్తల్ సంపద 93 శాతం పెరిగి రూ.3.39 లక్షల కోట్లకు చేరింది. సంపన్న మహిళలు కూడా పెరిగారు. గతేడాదితో పోలిస్తే 131 మంది మహిళలు కొత్తగా చోటు సంపాదించారు. వీరిలో రోష్నీ నాడార్ మల్హోత్రా, ఆమె కుటుంబం రూ.2.79 లక్షల కోట్ల ఆదాయంతో అగ్రస్థానంలో నిలిచింది. దేశంలో డాలర్ బిలియనీర్ల సంఖ్య కూడా రికార్డు స్థాయిలో పెరిగింది. గతేడాదిలో కొత్తగా 27 మంది బిలియనీర్లు చేరడంతో వీరి సంఖ్య 391 మందికి పెరిగింది. అత్యధిక సంపన్నుల నగరాల్లో ముంబయి అగ్రస్థానంలో నిలిచింది. బెంగళూరు, దిల్లీ.. రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి.

ఏఐ సెక్టార్ నుంచి..

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగం నుంచి 19 మంది ఈ జాబితాలో చోటు సాధించారు. వారి మొత్తం సంపద రూ.3.07 లక్షల కోట్లు. ఈ 19 మందిలో 15 మంది కొత్తగా చేరారు. క్వాంటమ్ కంప్యూటింగ్ రంగం నుంచి బెంగళూరులోని ుజూఱూఱ అధినేత నాగేంద్ర నాగరాజ ఈ లిస్ట్‌లోకి చేరిన తొలి వ్యక్తిగా నిలిచారు. ఆయన సంపద రూ.1,700 కోట్లు.



# అప్పుడు మల్లీశ్వరి.. ఇప్పుడు మీరాబాయి: ఆసియా గేమ్స్‌లో 28ఏళ్ల 'వెయిట్' ఓవర్

ఆసియా గేమ్స్‌లో వెయిట్‌లిఫ్టింగ్ మెడల్ కోసం భారత సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. 28 ఏళ్ల తర్వాత ఈ విభాగంలో మన వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను (వీఱతీబఝఱ జష్ట్రఱఅబ) ఎట్టకేలకు పతకం సాధించింది. జపాన్ వేదికగా జరుగుతోన్న 2026 ఆసియా క్రీడల్లో మహిళల 49కేజీల విభాగంలో ఆమె రజతాన్ని ముద్దాడింది. అంతేకాదు.. ఆసియా క్రీడల్లో మెడల్ రాలేదన్న వెలితి కూడా చానుకు ఇప్పుడు తీరిపోయింది.

బుధవారం జరిగిన పోటీల్లో మీరాబాయి చాను స్నాచ్‌లో 87 కేజీలు, క్లీన్ అండ్ జర్క్‌లో 111 కేజీలు ఎత్తింది. మొత్తంగా 198 కిలోలు ఎత్తి రెండో స్థానంలో నిలిచింది. ఈ పోటీల్లో తొలి స్థానంలో నిలిచిన ఉత్తరకొరియా వెయిట్‌లిఫ్టర్ రి సాంగ్ గమ్.. రికార్డు స్థాయిలో మొత్తం 215 కేజీలు (స్నాచ్‌లో 94 కిలోలు, క్లీన్ అండ్ జర్క్‌లో 121 కిలోలు) ఎత్తి బంగారు పతకం సాధించింది.

స్కీట్‌లో భారత్‌కు డబుల్ మెడల్స్.. మను బాకర్ మిస్

ఆసియా గేమ్స్‌లో వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో భారత్‌కు పతకం రావడం 28 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడే కావడం గమనార్హం. చివరిసారిగా 1998లో జరిగిన ఆసియా క్రీడల్లో కరణం మల్లీశ్వరి రజతం సాధించింది. ఇక, ఒలింపిక్స్, ప్రపంచ ఛాంపియన్‌షిప్, కామన్వెల్త్ ఇలా అంతర్జాతీయ టోర్నీల్లో అనేక పతకాలు సాధించినా.. ఆసియా క్రీడల్లో మాత్రం ఆమె ఇప్పటివరకు మెడల్ తీసుకోలేదు. నేటితో ఆ కొరత తీరింది. మీరాబాయి చాను గతంలో టోక్యో ఒలింపిక్స్‌లో రజతం, రెండు ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతకాలు, కామన్వెల్త్ గేమ్స్‌లో రెండు స్వర్ణాలు, ఒక రజత పతకాలను సాధించిన సంగతి తెలిసిందే.

మోదీ అభినందనలు

ఆసియా గేమ్స్‌లో పతకం నెగ్గిన మీరాబాయి చానుకు ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా అభినందలు తెలియజేశారు. ఇది ప్రత్యేకమైన రజతం అని అన్నారు. ఆట పట్ల ఆమెకున్న అంకితభావం ఎంతోమందిలో స్ఫూర్తినింపుతోందని ప్రశంసించారు. చాను ఈ దేశానికి గర్వకారణమని, భవిష్యత్తులో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# బ్యాడ్మింటన్‌లో కాంస్యంతో సరి.. ఫైనల్‌కు చేరిన రోషిబిన

ఆసియా క్రీడల్లో నాలుగో రోజు భారత్‌కు నాలుగు పతకాలు వచ్చాయి. వెయిట్ లిఫ్టింగ్‌లో మీరాబాయి చాను రజతం గెలుచుకోగా.. స్కీట్ పురుషుల, మహిళల విభాగంలో కాంస్యాలు వరించాయి. తాజాగా భారత్ ఖాతాలో మరో కాంస్యం వచ్చి చేరింది. బ్యాడ్మింటన్ పురుషుల టీమ్ ఈవెంట్‌లో భారత్ సెమీస్‌లో ఓడిపోయింది. దీంతో కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. వుషు అథ్లెట్ రోషిబిన అద్భుతం చేసింది. వరుసగా రెండోసారి ఆసియా గేమ్స్ ఫైనల్‌కు చేరుకుంది. గత ఎడిషన్‌లో రోషిబిన రజతం నెగ్గింది. అంతకుముందు 2018లో కాంస్యం సాధించింది.

చైనా చేతిలో ఓటమి..



సెమీస్‌లో భారత పురుషుల బ్యాడ్మింటన్ జట్టుకు తీవ్ర పోటీ ఎదురైంది. డిఫెండింగ్ ఛాంపియన్ చైనా ముందు నిలవలేకపోయింది. చివరికి 1-3 తేడాతో భారత్‌పై చైనా విజయం సాధించింది. తొలి మ్యాచ్‌లో లక్ష్య సేన్ ఓడిపోగా. సాత్విక్ - చిరాగ్ శెట్టి అద్భుతంగా ఆడి తొలి డబుల్స్‌లో గెలిచారు. అయితే, రెండో డబుల్స్‌తోపాటు సింగిల్స్‌లో భారత ప్లేయర్లు తేలిపోయారు. సింగిల్స్‌లో ఆయుష్ శెట్టి.. డబుల్స్‌లో అర్జున్ - హరిహరణ్ కూడా ఓటమితో భారత్ సెమీస్‌లోనే వెనుదిరిగింది. దీంతో చైనా ఫైనల్‌కు చేరుకుంది.

కబడ్డీలో సెమీస్‌కు..

పురుషుల కబడ్డీ టీమ్ అదరగొట్టేస్తోంది. హ్యాట్రిక్ విజయాలతో సెమీస్‌కు దూసుకెళ్లింది. దీంతో పతకం ఖాయం చేసుకుంది. గ్రూప్ స్టేజ్‌లో బంగ్లాదేశ్‌పై భారత్ సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించింది. ఏ దశలోనూ ప్రత్యర్థికి అవకాశం ఇవ్వలేదు. చివరికి 48-25 తేడాతో భారత్ విజయం సాధించింది.

ప్రస్తుతం భారత్ ఖాతాలో 11 పతకాలు ఉన్నాయి. అందులో ఒక స్వర్ణం, ఐదు రజతాలు, ఐదు కాంస్య పతకాలు ఉన్నాయి. పట్టికలో 13వ స్థానంలో ఉంది. చైనా (58), జపాన్ (48), దక్షిణ కొరియా (29), కజకస్తాన్ (14), థాయ్‌లాండ్ (6) టాప్ -5లో కొనసాగుతున్నాయి.



# డబ్ల్యూపీఎల్‌కు వర్షం దెబ్బ.. అమరావతి - వైజాగ్ మ్యాచ్ రద్దు

మహిళల ఆంధ్రా ప్రిమియర్ లీగ్ 2026 (ఔూూూ 2026) సీజన్‌లో తొలిసారి వరుణుడు ఓ మ్యాచ్‌లో విజయం సాధించాడు. అమరావతి ఈ ఛాంపియన్స్ - వైజాగ్ ఫైర్ బర్డ్స్ మధ్య మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించింది. ఎంతకీ తగ్గకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. దీంతో ఇరు జట్లకూ చెరొక పాయింట్‌ను ఇచ్చారు.

ప్రస్తుతానికి అగ్రస్థానం..

పాయింట్ల పట్టికలో అమరావతి అగ్రస్థానానికి చేరుకుంది. ఆ జట్టు ఖాతాలో ప్రస్తుతం ఐదు పాయింట్లు ఉన్నాయి. రెండు విజయాలు సాధించగా.. ఒక ఓటమి.. మరొక మ్యాచ్ రద్దైన సంగతి తెలిసిందే. ఇక వైజాగ్ కూడా పాయింట్ల ఖాతాను తెరవడం గమనార్హం. ఇప్పటివరకూ ఆడిన గత మూడు మ్యాచుల్లోనూ ఆ జట్టు ఓడిపోయింది. ఇప్పుడు రద్దు కావడంతో ఒక పాయింట్ వచ్చింది. ఇవాళ గోదావరి గోల్డెన్ ఈగల్స్ జం రాయలసీమ జెన్ స్టార్స్ మధ్య రెండో మ్యాచ్ జరగనుంది. దీనికి కూడా వర్షం ముప్పు ఉన్నట్లు తెలుస్తోంది.



# మీ 'జాయ్‌స్పాన్' ఎంత?

మా బామ్మ అన్నేళ్లు ఉన్నారు... మా అమ్మమ్మ ఇన్నేళ్లు బతికారు.... పెద్దవాళ్ల గురించి మాట్లాడుకునేటప్పుడు ఇలా వాళ్ల వయసే ముందు గుర్తొస్తుంది కదా! కానీ, జెన్‌జీ అమ్మాయిలు మాత్రం తమ జీవితాన్ని ఇలా అంకెలతో ముడిపెట్టుకోవాలని అనుకోవట్లేదట. ఎంతకాలం జీవించామన్నది కాదు, ఎన్ని రోజులు 'సంతోషం'గా ఉన్నామన్నదే ముఖ్యం అంటున్నారు. లైఫ్‌స్పాన్‌కి బదులు జాయ్‌స్పాన్‌కే అధిక ప్రాముఖ్యత ఇస్తున్నారు. ఎప్పుడో 60ఏళ్ల వయసులో పదవీ విరమణ తరవాత ఆనందంగా ఉండడానికి... 20, 30ల్లోనే ఇంత ఒత్తిడి మాకొద్దు బాబోయ్ అంటున్నారు. అందుకే, జీతం తక్కువైనా పర్వాలేదు, వర్క్-లైఫ్ బ్యాలెన్స్ సాధ్యమయ్యే కెరియర్ వైపే మొగ్గు చూపుతున్నారట. ఇదేకాదు, ఆరోగ్యం మీద కూడా వాళ్ల ఆలోచనా కోణం భిన్నం. రోజుకు ఎన్ని అడుగులు వేశాం, ఎంత కఠినమైన డైట్ పాటిస్తున్నాం, ఎంత యవ్వనంగా ఉన్నాం అన్నది మాత్రమే కాకుండా... మానసిక దృఢత్వం, భావోద్వేగ స్థిరత్వం వంటివి సాధించడంతోపాటు, సంతృప్తిని ఇచ్చే పనులు చేయాలనుకుంటోంది జెన్‌జీ తరం. ఇల్లు, కారు... వంటి దీర్ఘకాలిక లక్ష్యాల కన్నా... ప్రయాణాలు చేయడం, కళల్ని సాధన చేయడం వంటి పనుల్లో ఆనందాల్ని వెతుక్కుంటున్నారట. ఒంటరిగా, ఆందోళన, ఒత్తిళ్లతో మన జీవితం నిండిపోతే, సుదీర్ఘ జీవితానికి విలువ ఏం ఉంటుంది? అనుకుంటున్నారట. అందుకే జెన్ జీ అమ్మాయిలు దీర్ఘాయువు కంటే మానసిక ఆరోగ్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈరోజు ఎంత ఉత్సాహంగా, ఆనందంగా జీవితాన్ని గడుపుతున్నాం అన్న దాని గురించే ఆలోచిస్తున్నారట. మరి మీ 'జాయ్‌స్పాన్' ఎంత ఉండాలనుకుంటున్నారు?

# అవయవదానంపై అవగాహన కల్పిస్తూ...



నర్సుగా ఆసుపత్రి మంచంపై ఉన్న రోగులకు సేవలందిస్తేనే సరిపోదనుకున్నారామె. అందుకే, వైద్య అవసరాలను గుర్తించి వాటిపై పరిశోధన చేశారు. అవయవ, మూలకణ దానాలపైన అవగాహన కల్పిస్తూ సామాజిక మార్పు కోసం ప్రయత్నించారు యూకేలో స్థిరపడిన భారతీయురాలు డా.అగిమోల్ ప్రదీప్. ఆ కృషికి గుర్తింపుగా తాజాగా ఆమెను ప్రతిష్ఠాత్మక ఆస్టర్ గార్డియన్స్ గ్లోబల్ నర్సింగ్ అవార్డు వరించింది.

అగిమోల్‌ది కేరళలోని కొట్టాయం. వాళ్లింట్లో అందరూ ఆడపిల్లలే. తల్లిదండ్రులు వాళ్లందరినీ బాగా చదివించాలని ఆశపడ్డారట. అది గుర్తించిన ఆమె... చిన్నప్పుడే నర్సు కావాలని నిర్ణయించుకున్నారు. అందుకు తగ్గట్లుగానే అగిమోల్ చదువూ సాగింది. తర్వాత బెంగళూరులోని సీఎస్ఐ హాస్పిటల్‌లో నర్సింగ్‌లో డిప్లొమా పూర్తి చేసి, డయాలసిస్‌లో ప్రత్యేక శిక్షణ పొందారు. కొన్నాళ్లు మణిపాల్ హాస్పిటల్‌లో పనిచేశాక... 2001లో యూకేకి వలస వెళ్లారు. అక్కడి మాంచెస్టర్ హాస్పిటల్‌లో ట్రాన్స్‌ప్లాంట్ నర్సుగా ఆరు నెలల్లోనే తన అడాప్టేషన్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తిచేశారు. ఈలోగా పెళ్లి, పిల్లలు వంటి కొత్త బాధ్యతలూ వచ్చాయి. వాటిని సమర్థవంతంగా నిర్వర్తిస్తూ మాంచెస్టర్ విశ్వవిద్యాలయంలో డిగ్రీ, ఆ తర్వాత మాస్టర్స్, పీహెచ్‌డీ పూర్తి చేశారు. దీంతో ఆసియా సంతతి నుంచి ఈ రంగంలో ప్రత్యేకత సాధించిన తొలి నర్సుల్లో ఒకరిగా గుర్తింపు అందుకున్నారు.

**పరిశోధనకు నాంది...**

ఇతర శ్వేతజాతీయులతో పోలిస్తే ఆసియా వాసులు అవయవ మార్పిడి కోసం ఎందుకు ఎక్కువ కాలం వెయిట్ చేయాల్సి వస్తోందని ఓ రోగి అగిమోల్‌ను అడిగారట. అది ఆమెను ఆలోచనల్లో పడేసింది. దాంతో సమాధానం వెతుకుతూ పరిశోధన ప్రారంభించారు. టిష్యూ మ్యాచింగ్ సరిపోలడంలో జాతి, జన్యుపరమైన నేపథ్యం కీలక పాత్ర పోషిస్తుందని తెలుసుకున్నారు. అయితే అవగాహన లేకపోవడం, సాంస్కృతిక అపోహల కారణంగానూ ఆసియాకు చెందిన దాతల కొరత తీవ్రంగా ఉందని గుర్తించారు. ఈ అంశంపై తన పార్ట్-టైమ్ పీహెచ్‌డీని తక్కువ సమయంలోనే పూర్తి చేసి, ఆ పరిశోధన ఫలితాల్లో గుర్తించిన సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నించారు.

**సామాజిక సేవలో...**

ఈ క్రమంలో దాతల్లో ఉన్న భయాలు, అపోహలను తొలగించడానికి ఆమె 'ఉపహార్' అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. మరణానంతర అవయవ దానం, జీవించి ఉన్నప్పుడు ఇచ్చే మూలకణ దానం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించడం ఈ సంస్థ ప్రధాన ఉద్దేశం. మత గురువులను, సాంస్కృతిక నాయకులను భాగస్వాముల్ని చేసి మార్పు తీసుకొచ్చారు. దీంతో ఆమె నాయకత్వంలో ఉపహార్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా బలమైన నెట్‌వర్క్‌గా ఎదిగింది. అగిమోల్ ప్రస్తుతం కింగ్స్ కాలేజ్ హాస్పిటల్‌లో సీనియర్ ట్రాన్స్‌ప్లాంట్ కోఆర్డినేటర్‌గా, సాల్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో గౌరవ సీనియర్ లెక్చరర్‌గా సేవలందిస్తున్నారు. ఈ కృషికే ఆమె తాజాగా ఆస్టర్ గార్డియన్స్ గ్లోబల్ నర్సింగ్ అవార్డు-2026 అందుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా 214 దేశాల నుంచి వచ్చిన 1.34లక్షలకు పైగా దరఖాస్తులలో అగిమోల్ ప్రదీప్ ఈ పురస్కారాన్ని అందుకోవడం విశేషం. సుమారు రెండు కోట్ల రూపాయల బహుమతిని గెలుచుకున్నారు. ఈ మొత్తంలో సగభాగాన్ని 'ఉపహార్' సంస్థ సేవా కార్యక్రమాలను విస్తరించడానికి, నర్సింగ్ విద్యను ప్రోత్సహించడానికి ఉపయోగిస్తానని చెబుతారామె.

## 'రాను బొంబాయికి రాను...' సినిమా అవకాశం తెచ్చింది!

సరిగమలు తెలియదు. సంగీత ఓనమాలు నేర్చిందే లేదు. కానీ ఆమె పాటలకి కోట్ల వీక్షణలు. తాజాగా తను పాడిన 'ఏషనాగుల కట్టమీద' పాట కొద్దిరోజుల్లోనే పదికోట్ల మార్కును దాటి రికార్డు సృష్టించింది. సింగర్ ప్రభ వురఫ్ బంగారిగళ్ల ప్రభావతి... ఆమెను 'వసుంధర' పలకరించగా... తన గురించి చెప్పుకొచ్చారిలా!



జానపద పాటల్ని... ఆ నోటా ఈ నోటా వింటూ నేర్చుకున్నా. పుట్టిపెరిగిందంతా రంగారెడ్డి జిల్లాలోని యాచారంలో. అమ్మానాన్నలు కొంగర ముత్యాలు, మంగమ్మ... వ్యవసాయం చేస్తారు. నాకో అక్క, తమ్ముడు. ఇంటర్ పూర్తిచేసి డిగ్రీలోనూ చేరా. కానీ మధ్యలోనే ఆపేయాల్సి వచ్చింది. ఆపై పెళ్లయ్యింది. మావారు బంగారిగళ్ల సందీప్ కుమార్. నాకు చిన్నప్పట్నుంచీ బోనాలు, బతుకమ్మ పాటలు పాడటం అలవాటు. స్కూల్లో నాలుగో తరగతి నుంచే స్టేజీ మీద పాడేదాన్ని. నేనిలా జానపద గీతాలు పాడతానని తెలిసి, మావారు నాతో ఒకటి పాడించి, ఫోక్ సాంగ్స్ రికార్డ్ చేస్తున్నవాళ్లకి పంపారు. అలా బచ్చల సురేష్ అనే వ్యక్తి ద్వారా గజల్ వేణుకి నా పాట చేరింది. అది ఆయనకు నచ్చి అవకాశమిచ్చారు. అదే 'సిటాపటా సినుకులకు' పాట. దానిలో నటించా కూడా. తొలి పాటకే పేరొచ్చింది. తరవాత వేరే వాళ్ల నుంచీ అవకాశాలొచ్చాయి. జానపదాలు, బతుకమ్మ, బోనాల పాటలు ... ఇలా చాలానే పాడా. నెమ్మదిగా 'ప్రభ ఏ పాటలైనా పాడగలద'న్న పేరొచ్చింది.

అలా ఫ్యానయ్యారట 'జోగురాలు జోగురాలు నేనమ్మ', 'రింగు రింగుల జుట్టు దానా', 'నా పేరే ఎల్లమ్మ', 'ఓ పిలగ వెంకటి' వంటి పాటలన్నింటికీ సోషల్‌మీడియాలోనూ బాగా ఆదరణ దక్కింది. 'రాను బొంబాయికి రాను' పాటకి 90కోట్లకుపైగా వీక్షణలొచ్చాయి. భాషతో సంబంధం లేకుండా రీల్స్ చేశారు. అదే నాకు సినిమా అవకాశాన్నీ తెచ్చిపెట్టింది. మొదట చిత్రబృందం 'కీ వాయిస్ పంపండి. నచ్చితే చెబుతా'మన్నారు. మరుసటిరోజే రికార్డింగ్ పెట్టేసుకుందామన్నారు. హీరో విశాల్ నటించిన 'మకుటం'లో 'నచ్చాకే వచ్చారా' నా తొలి సినిమా పాట. ప్రెస్‌మీట్‌లో విశాల్ 'నా కాబోయే ఆవిడ రెండు నెలలుగా రాను బొంబాయికి రాను పాట వింటూనే ఉంది. అది నాకూ బాగా నచ్చింది. అమ్మా మీ గొంతుకు ఫ్యాన్ అయ్యా' అని చెప్పారు. ఆ మాటలు మర్చిపోలేను. తొలి అవకాశమిచ్చిన జీవీ ప్రకాష్ మరో సినిమాలోనూ పాడించారు. తరవాత కాసర్ల శ్యామ్ సిఫారసుతో ప్యారడైజ్ సినిమాలో 'ఏషనాగుల కట్ట మీద' పాడే అవకాశమొచ్చింది. ఇది పాడేటప్పుడూ చాలా భయపడ్డా. సంగీత దర్శకుడు అనిరుధ్ 'చాలా బాగా పాడుతున్నా'రంటూ ప్రోత్సహించారు. దాంతో రెండో టేక్‌లోనే పాడేశా. తమన్ సంగీత దర్శకత్వంలోనూ ఓ పాట పాడా.

తీరు మారింది

నేను సంగీతం నేర్చుకోలేదు. ఫలానా విధంగా కావాలంటే పాడగలను. ఇప్పటివరకూ రెండు వేలకుపైగా పాటలు పాడా. 'ఓ పిలగ వెంకటి' సహా చాలా పాటలే రాశా. ఒకప్పుడు జానపద గీతాలు ఎవరు వింటారనేవారు. కానీ ఇప్పుడు సినిమాల్లోనూ చోటిస్తున్నారు. ఏషనాగుల పాటతో చాలామందికి నేనెవరో తెలిసింది. తెలుగు పరిశ్రమలో తక్కువ కాలంలో పదికోట్ల వీక్షణలు దక్కించుకున్న పాటగా నిలిచింది. నిజానికి ఈ పాటని భాషతో సంబంధం లేకుండా ఆస్వాదిస్తున్నారు. దానిమీద చేసిన రీల్స్‌కైతే లెక్కేలేదు. ప్రాంతీయ పాటలకు దక్కుతున్న ఆదరణకు ఉదాహరణ అది. తోటి గాయకులూ మమ్మల్ని ఆదరిస్తుండటం ఆనందంగా ఉంది. అయితే నేనంటూ నలుగురికి తెలిసిందంటే మాత్రం మావారే కారణం. నాకోసం ఉద్యోగం మానేసి, మా ఇద్దరు పిల్లలు దివ్యాన్షీ, షణ్ముఖ్ జస్వంత్ బాధ్యతనీ తీసుకున్నారు. నేను రికార్డింగ్‌కి వెళ్తే వాళ్ల బాగోగులు, స్కూలు విషయాలన్నీ ఆయనే చూసుకుంటారు. నా గెలుపును తనదిగా భావిస్తారు. ఆయన లేకపోతే నేనిక్కడి వరకూ వచ్చేదాన్నే కాదు. మా అత్తమామలూ వెన్నంటే నిలిచారు. కాబట్టే, ప్రశాంతంగా



RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం సెప్టెంబర్ 24,2026



# జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవంలో బెస్ట్ పాపులర్ ఫిల్మ్, బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్ అవార్డులని అందుకున్న 'కల్కి 2898 ఏడీ

72వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో ఇండియన్ స్క్రీన్స్ పై బిగ్గెస్ట్ హిట్‌గా చరిత్ర సృష్టించిన 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి రెండు ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డులు లభించాయి. వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై తెరకెక్కిన 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి బెస్ట్ పాపులర్ ఫిల్మ్ ప్రొవైడింగ్ హోల్‌సమ్ ఎంటర్‌టైన్‌మెంట్ అవార్డు దక్కింది. అలాగే సినిమాకు అద్భుతమైన ప్రపంచాన్ని సృష్టించడంలో కీలక పాత్ర పోషించిన ప్రొడక్షన్ డిజైనర్ నితిన్ జిహానికి బెస్ట్ ప్రొడక్షన్ డిజైనర్ అవార్డు లభించింది. చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్, నిర్మాతలు అశ్వినీదత్, స్వప్నదత్ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొని అవార్డులు అందుకున్నారు.

భారీ కాన్వాస్‌పై, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో రూపొందిన 'కల్కి 2898 ఏడీ'కి జాతీయ స్థాయిలో ఈ గుర్తింపు దక్కడం వైజయంతీ మూవీస్‌కు మరో ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచింది.

దర్శకుడు నాగ్ అశ్విన్ తన యూనిక్ విజన్‌తో క్రియేట్ చేసిన ఫ్యూచరిస్టిక్ ప్రపంచం, అద్భుతమైన ప్రొడక్షన్ డిజైన్, సాంకేతిక నైపుణ్యం, నటీనటుల ప్రతిభకు ఈ అవార్డులు గుర్తింపుగా నిలిచాయి.

దశాబ్దాలుగా భారతీయ సినీ రంగంలో వైజయంతీ మూవీస్ తనదైన ముద్ర వేస్తూ వస్తోంది. ప్రతిష్ఠాత్మక చిత్రాలను నిర్మిస్తూ, కొత్త కథలను అద్భుతంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడంలో సంస్థ ఎప్పుడూ ముందుంటోంది. ఈ క్రమంలో 'కల్కి 2898 ఏడీ'కి రెండు జాతీయ అవార్డులు రావడం సంస్థ ప్రయాణంలో మరో గర్వకారణమైన అధ్యాయంగా నిలిచింది.

72వ జాతీయ చలనచిత్ర అవార్డుల వేదికపై 'కల్కి 2898 ఏడీ' టీమ్ అవార్డులు అందుకున్న ఈ ప్రత్యేకమైన క్షణాలు సినీ అభిమానులకు కూడా మెమరబుల్ గా నిలిచాయి.



# బిడ్డను దత్తత తీసుకుంటా..: శ్రుతి హాసన్

పెళ్లి పేరుతో చేసే విలాసవంతమైన ఖర్చుల గురించి నటి శ్రుతి హాసన్ ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడారు. తాను సింగిల్‌గా ఉండడంపై స్పందించారు. పెళ్లి అనేది రెండు మనసులకు సంబంధించిన విషయమన్నారు.

"నాకు వివాహబంధం అంటే చాలా ఇష్టం. కానీ, పెళ్లి పేరుతో బందీగా ఉండడం నచ్చదు. కొన్ని విషయాల్లో నా సొంత ఆలోచనలకే గౌరవం ఇస్తా. పెళ్లి పేరుతో భారీగా ఖర్చు పెట్టడం, ఆడంబరంగా వేడుక చేసుకోవడం ఎందుకు?. ఎక్కవ ఖర్చు చేసేవారిని నేనేం తప్పు పట్టడం లేదు. ఒక వేడుకకు అంత ఖర్చు చేసే బదులు.. ఆ డబ్బుతో దానధర్మాలు చేయొచ్చు. ఆ దిశగా ఆలోచించడం లేదని బాధగా ఉంటుంది. వివాహ వ్యవస్థకు నేనేం వ్యతిరేకిని కాదు. నిజం చెప్పాలంటే.. ఒకసారి పెళ్లి పీటల దాక వెళ్లి వెనక్కి వచ్చాను" అని శ్రుతి హాసన్ తెలిపారు. ఇక మాతృత్వం గురించి మాట్లాడుతూ.. తనకు తల్లి కావాలని ఉందన్నారు. అందుకోసం బిడ్డను దత్తత తీసుకోవాలని ఉందని తెలిపారు.

జనాలు చీదరించుకున్న ఒక కాకి కథ.. 'జడల్' విప్పిన జాతి కథ

గతంలోనూ శ్రుతి హాసన్ పెళ్లి గురించి మాట్లాడారు. తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి జీవితమంతా కష్టపడినట్లు చెప్పారు. ఆ గుర్తింపును పెళ్లితో ముడిపెట్టాలనే ఆలోచన కూడా భయంకరంగా అనిపిస్తుందన్నారు.




# జనాలు చీదరించుకున్న ఒక కాకి కథ..

## 'జడల్' విప్పిన జాతి కథ

ఎప్పటిలాగే భట్టు వడియాలను ఎండలో ఆర బెట్టి అలా లోపలికి వెళ్లగానే, రెండు కాకులు వచ్చి వాటి మీద వాలాయి. ముక్కుతో వాటిని పొడవటం మొదలు పెట్టాయి. దూరం నుంచి వాటిని చూసిన భట్టు కోపంతో ఊగిపోయాడు. కర్ర తీసుకుని ఒక్కసారిగా వాటిపైకి విసిరాడు.

అందులో ఒకదానికి కర్ర బలంగా తగిలింది. అయితే, రెక్కలు కొట్టుకుంటూనే అక్కడి నుంచి ఎగిరి వెళ్లి ఆ పక్కనే ఉన్న వేపచెట్టుపై వాలింది.

వాటిని వెంబడిస్తూ 'ఈ రోజు ఆ వేప చెట్టుపై ఉన్న కాకులు అన్నింటినీ తోలేస్తా' అంటూ వెళ్లిన భట్టుకు ఒక ఆశ్చర్యకర దృశ్యం కనిపించింది. ఆ చెట్టుపై చాలా కాలంగా కాకులు నివసిస్తుండటం చూశాడు కానీ, తొలిసారి అవి మాట్లాడుకోవడం విని ఆశ్చర్యపోయాడు.

మరో మాట మాట్లాడకుండా చెట్టు వెనుక నిలబడి అవి ఏం మాట్లాడుకుంటున్నాయో వినడం మొదలు పెట్టాడు.

దెబ్బ తగిలిన కాకి రెక్కలు సవరించుకుంటూ 'కావు కావు' మంటూ ఉబికి వస్తోన్న కన్నీళ్లను ఆపుకొంటూ ఏదో చెబుతోంది. అవతల పక్కన ఉన్న మరో కాకి చాలా శ్రద్ధగా వింటోంది.

సరిగ్గా అప్పుడే గాలి వీచింది. ఆ గాలికి వేప చెట్టు కొమ్మలు అలా అలా కదిలాయి. అప్పటివరకూ దెబ్బ తగిలిన కాకి ఎదురుగా ఉన్నది కూడా మామూలు కాకే అని భట్టు అనుకున్నాడు. కానీ, ఆ క్షణం దాన్ని చూడగానే మరింత ఆశ్చర్యపోయాడు. దానికి రెండు జడలు వేసి ఉన్నాయి. పైగా చేతిలో చిన్న సైజు గొడ్డలి కూడా ఉంది. ఇది చూసి భట్టు కళ్లు ఒక్కసారి బైర్లుకమ్మాయి.

తన జీవితంలో అప్పటివరకూ చాలా రకాల కాకులను చూశాడు. నల్లకాకి, బొంత కాకి, తెల్లకాకి, పిల్లకాకి, తోక ఎత్తిన కాకి, తోక దించిన కాకి, ఆఖరికి పిండం తింటున్న కాకిని కూడా చూశాడు. కానీ, జడలు ఉన్న కాకిని చూసి నిశ్చేష్టుడయ్యాడు. దెబ్బతిన్న కాకి తనతో పాటు, తన మిత్రులకు జరిగిన అవమానాలు, తమ జాతిని జనాలు ఏవిధంగా తిట్టిపోసుకుంటున్నారో చెప్పి, చివరిగా భట్టు కొట్టిన విషయం కూడా చెప్పేసింది. ఆ కాకి ఆవేదన వెళ్లబుచ్చుకుని కన్నీరుమున్నీరు అవుతుంటే, ఆ జడల్ కాకి దానిని ఓదారుస్తూ ఇలా మాట్లాడటం మొదలు పెట్టింది.

తిరగబడ్డ జాతి కథ... ది ప్యారడైజ్

"తరతరాలుగా మన జాతి అవమానానికి గురవుతూనే ఉంది. మనల్ని ఇప్పటికీ హీనమైన పక్షులుగానే చూస్తున్నారు. పావురాళ్లు, చిలుకలు, లవ్‌బర్డ్స్ ఇలా అనేక రకాల పక్షులను పెంచుకుంటున్నారు కానీ, ఒక్కరు కూడా మనల్ని పెంచుకున్న దాఖలాలు లేవు"

"ఇంటి ముందు వాలితే చాలు తోలేస్తున్నారు. ఈ సమాజానికి మనం ఎంత మేలు చేస్తున్నామో ఈ జనాలు మర్చిపోతున్నారు. ఒకప్పుడు మనమే ఇళ్లకు వెళ్లి అరిస్తే.. 'కాకి అరుస్తోంది.. చుట్టాలు వస్తారేమో' అనుకునేవాళ్లు. ఇప్పుడు ఫోన్‌లు వచ్చాక ముందే సమాచారం ఉండటంతో మనల్ని పట్టించుకోవడమే మానేశారు. పైగా 'మాయదారి కాకిగోల' అని తోలేస్తున్నారు"

"చిన్న పిల్లలను ఎత్తుకుని 'అదిగో కాకి' అంటూ అన్నం తినిపించేవాళ్లు. ఇప్పుడు సెల్‌ఫోన్‌లు ఇచ్చి మరీ అన్నం తినిపిస్తున్నారు. ఇలాగైతే రాబోయే తరం మనల్ని చూసేది పుస్తకాల్లోనో.. జంతు ప్రదర్శనశాలల్లోనో అవుతుంది. 'కాకి కాకి గువ్వల కాకి.. కాకి నాకు ఈక ఇచ్చే' అంటూ మన పేరు మీద పాటలు పాడి బుజ్జాయిలకు వినిపించేవారు. ఇప్పుడంతా 'మామీ షార్క్ డు డు డు డు...' అంటున్నారు. ఎక్కడో సముద్రంలో ఉండే ఆ షార్క్ గాడి గురించి పాడుతున్నారు కానీ, కళ్లముందు కనిపించే ఈ కాకిగాడి గురించి పాడరే. 'కాకి పిల్ల కాకికి ముద్దు' అని చెబుతూ ఎవరి బిడ్డపై వాళ్లు గారాబం చూపేవారు. అదీ పోయింది"

"ప్రతి సందర్భంలోనూ మన పేరు వాడే వారు. చిన్న చిన్న సాకులు చెప్పి తమ మాట నెగ్గించుకునే వాళ్లకు కూడా 'కాకి కావుమంటే, మొగుణ్ణి కౌగిలించుకొన్నట్లు' అంటూ మన పేరే సామెతగా చెప్పేవారు. కొత్త జంటకు పెళ్లయితే, 'కాకిముక్కుకు దొండపండులా' అంటూ ఆటపట్టించేవారు"

"సంక్రాంతికి చుట్టాల ఇంటికి వెళ్తే, 'కనుమనాడు కాకి అయినా కదలదు' అని చెప్పి మరో రెండు రోజులు ఉండిపోయేవారు. కోకిల మన గూట్లో గుడ్లు పెడితే, వాటిని పొదిగి మన పిల్లలే అనుకుని వాటిని పెంచలేదా?ఇన్ని చేసినా 'కాకులన్నీ చేరి కావు కావుమని అరిస్తే, కూలిపోతుందా ఏమి కోకిల పరువు' అంటూ మనమీద సెటైర్లు వేస్తున్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేసేస్తారు. దానిని శుభ్రం చేసే మనమే లేకపోతే, ఈ జనాలు ఆ గబ్బు కంపులో బతికేవారు"

**'ది ప్యారడైజ్' సింగిల్ బుల్లెట్.. సీక్వెల్‌పై దర్శకుడు శ్రీకాంత్ క్లారిటీ**

"ఒక్కోరాయి తీసుకొచ్చి గ్లాసులో వేసి నీటిని పైకి తీసుకొచ్చి తాగిన మన తాత కాకి కథ పాఠ్యాంశంగా చెప్పడం మానేశారు. ఉన్న ఆ ఒక్క గుర్తింపును తీసేశారు. మనలా కష్టపడే పక్షి జాతి ఒక్కటైనా ఉందా? ఎంతో పరువుగా బతుకుతాం. ప్రమాదాల వల్లో, కరెంట్ షాక్ తగిలో చనిపోయిన సందర్భాలు తప్ప, మనం చనిపోయిన విషయం కూడా చాలా మందికి తెలియదు"

"మనుషులందరూ బాగా తిని ఊబకాయంతో ఇంతింత పొట్టలేసుకుని ఉంటున్నారు. మనలో ఊబకాయం ఉన్న ఒక్క కాకి అయినా ఉందా?పైగా నిన్ను కొట్టిన ఆ భట్టుగాడికి ఇంత పొట్ట ఉంటుంది?'కూర్చొని చేసే ఉద్యోగం.. ఆ మాత్రం గుప్పెడు పొట్ట ఉండదా' అని కవరింగ్ ఇస్తూ ఉంటాడు. ఇది ఇక్కడితో వదిలేయకూడదు"

"ఇలా మన కాకి జాతిలా అవమాన పడ్డ ఒకడు తిరగబడ్డాడు. మన రంగు జెండా మార్చుకుని, మన కాకి గుర్తునే దానిపై వేసుకుని పోరాటం చేశాడు. థూ అనిపించుకున్న కాకులు తల్వార్లు పడితే ఏమవుతుందో చూపించాడు. కడుపు మండిన కాకులు తిరగబడితే ఏం జరుగుతుందో రక్తంతో రాశాడు. తన తల్లికి, తనజాతికి జరిగిన అవమానానికి ప్రతీకారం తీర్చుకున్నాడు" అంటూ ఆ జడలు వేసుకున్న కాకి ఆవేశంతో చెబుతుండగా, ఆ వేప చెట్టుపై ఉన్న కాకుల సమూహంలో నుంచి ఒక పిల్లకాకి తన కీచర గొంతుతో 'ఇంతకీ ఎవరతడు' అని 'కావు కావు' అంటూ అడిగింది.

"వాడే 'జడల్'.. తన జాతికి జరిగిన అవమానానికి ఎలా ప్రతీకారం తీర్చుకున్నాడో.. ఇప్పుడు నీకు జరిగిన అవమానానికి ఆ భట్టుపై ఈ జడల్ ప్రతీకారం తీర్చుకుంటాడు. మనల్ని జాతీయ పక్షిగా గుర్తించే వరకూ ఈ పోరాటం ఆగదు' అంటూ గొడ్డలి తీసి, వేప చెట్టు వైపు చూపిస్తూ 'ఈ జాగ ఎవరిది.. ఈ చెట్టు ఎవరిది.. ఈ కొమ్మలు ఎవరివి' అంటూ 'ఇరుగు దిష్టి.. పొరుగు దిష్టి.. నల్లకాకి దిష్టి.. తెల్లకాకి దిష్టి.. రెక్కలన్ని టపటపా.. నెత్తురంత సిటపట.. దిష్టింతా పోవాలే" అంటూ ఆ జడల్ వేసుకున్న కాకి గొడ్డలి పట్టి భట్టు ఇంటివైపు ఎగిరింది.. మిగిలిన కాకులు 'ది ప్యారడైజ్' (ఛష్ట్రవ్రాఖుతీఘుఐఅంవ వీశీజఱవ) వైపు రివ్వున గాలిలో ఎగిరాయి... ఇంతా చూసిన భట్టు భయంతో 'ఓరే చారి..' అంటూ తన మిత్రుడు ఇంటి వైపు పరిగెత్తాడు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775